నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఆదివారం
24 మార్చి
2024
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల

# మంత్రి డబ్బు మాయం?!

సూర్యప్రతినిధి, ఒంగోలు

ఎన్నికల్లో అక్రమాలకు వైకాపా నేతలు సిద్ధమయ్యారు. డబ్బు ద్వారా ప్రజలను మభ్యపెట్టేందుకు చేసిన యత్నంలో డబ్బు మాయం కావడం జిల్లాలో సంచలనంగా మారింది. ఓ మంత్రికి చెందిన డబ్బులు ఓ ఉపాధ్యాయ సంఘం నాయకుడికి చెందిన కళాశాల నుంచి మాయం కావడం.. సదరు మంత్రి కోడ్‌కు రెండు గంటల ముందు జిల్లా ఎస్పీని కలవడం.. అదే సమయంలో పక్క జిల్లాకు చెందిన ఓ ప్రజాప్రధినిధి డబ్బులు ఉంచిన ప్రాంతానికి రావడం ఇప్పుడు వైకాపాలో హాట్‌టాపిక్‌గా మారింది. రూ.5 కోట్ల డబ్బు మాయమైన తరుణంలో విచారణ చేయాల్సిన ఎన్నికల అధికారులు ముఖ్యంగా జిల్లా ఎన్నికల అధికారి నోరు



మెదపకపవడంపై అనుమానులు కలుగుతున్నాయి.

ప్రకాశం జిల్లాకు చెందిన ఓ మంత్రి ఓటర్లకు డబ్బులు ఎర వేయాలనుకునే ప్రయత్నం బట్టబయలైంది. సదరు మంత్రి సిద్ధం సభ సమయంలో సింగరాయకొండలోని ఓ కళాశాలలో రూ.5 కోట్లను ఈనెల 16న ఉంచారు. అయితే అదే రోజు నెల్లూరు జిల్లాకు చెందిన ఓ ప్రజా ప్రతినిధి ఆ కళాశాల వద్దకు వచ్చివెళ్లినట్లుగా తెలుస్తుంది. డబ్బు మాయమైన విషయం తెలుసుకున్న మంత్రి హుటాహుటిన ఎన్నికల కోడ్‌కు రెండు గంటల ముందే జిల్లా ఎస్పీని కలిసి జరిగిన విషయాన్ని తెలియజేశారని తెలుస్తోంది. అయితే ఆ మంత్రి ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో మరిన్ని చిక్కులు

మిగతా 3లో

**సింగరాయకొండ కళాశాలలో దాచిన రూ.5 కోట్లు మాయం**

**కోడ్‌కు రెండు గంటల ముందు ఎస్పీని కలసిన మంత్రి**

**ఫిర్యాదు చేయకుండానే వెతుకులాట ప్రారంభించిన వైనం**

**కళాశాలకు వచ్చిన వారిపై ఆరా తీస్తున్న మంత్రి**

**ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపరిచేందుకు డబ్బు డంప్**

**దృష్టి సారించని జిల్లా ఎన్నికల అధికారిపై విమర్శలు**



12 లో...

## 2024 ఎన్నికల యుద్ధంలో తెదేపా అభ్యర్థులందరూ గెలవాలి

**ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పని చేస్తేనే విజయం సాధ్యం**

**50 రోజులు పూర్తిగా ప్రజలకు అందుబాటులో ఉండాలి**

**'ఎన్నికల వ్యూహం వర్క్‌షాప్'లో అభ్యర్థులు, నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం**




కీ॥శే॥ శ్రీ శిద్దా వెంకట క్రిష్టారావు గారు
జననం : 01-07-1940 మరణం : 22-03-2024

అశ్రునయనాలతో....

మంచికి మారుపేరు, సహనశీలి, మానవత్వం,
మూర్తీభవించిన మహోన్నత వ్యక్తిగా చిరునవ్వుల పలకరింపులతో
అందరి హృదయాలలో సుస్థిర స్థానం పొందిమాకు ఆదర్శంగా నిలిచిన
మీరు మా నుండి దూరమైన మీ మధురస్మృతులు
ప్రతిక్షణం మా మదిలో మెదులుతూనే ఉంటాయి.
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుని ప్రార్థిస్తూ...

సోదరులు :
శిద్దా వెంకటేశ్వరరావు, శిద్దా పాండురంగారావు
శిద్దా నాగేశ్వరరావు, శిద్దా రాఘవరావు, రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు
బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, శిద్దా వెంకటేశ్వరరావు,
శిద్దా హనుమంతరావు, శిద్దా సూర్యప్రకాశరావు

శ్రీ వాసవి గ్రానైట్స్ - చీమకుర్తి

## బాలబాలికల ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరం



బాపట్ల, మేజర్‌న్యూస్: సమగ్ర శిక్ష ప్రత్యేక అవసరాలు గల బాల బాలికల ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరంలో బాపట్ల జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎం.వి సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర అధికారుల నుండి మెడికల్ క్యాంపు నిర్వహించడానికి ఆగస్టు నెలలోనే ఆదేశాలు జారీ చేసినప్పటికీ వాటికి సంబంధించి గ్రాంటు ఇటీవలే విడుదల కావడం వలన శనివారం ఈ శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. మరో వక్త సహిత విద్యా జిల్లా కోఆర్డినేటర్ ఎం. జ్యోత్స్న మాట్లాడుతూ జిల్లాలోని ఒక్కొక్క మండలంలోని భవిత సెంటర్లోని ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల నిమిత్తం ఈ క్యాంపు ను ఏర్పాటు చేసి ఉన్నామన్నారు. వాటికి సంబంధించిన గ్రాంటు ఇటీవలే విడుదల కావడం వల్ల ప్రత్యేక అవసరాలు గల 70 మంది పిల్లలకు పరీక్షలు నిర్వహించడం, విద్యార్థులను పరీక్షించి వారికి అవసరమైన ఉపకరణాలను నిర్ధారించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నేత్ర వైద్య నిపుణులు డాక్టర్స్ లాస్య, ఆడియోలజిస్ట్ నివేదిత, సైకాలజి నాగ కోటేశ్వరరావు, మెడికల్ ఆఫీసర్ ఫిజియోథెరపిస్ట్ శ్రీధర్ భవిత కేంద్రం ఉపాధ్యాయులు,సిఆర్ పిలు,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ 93వ వర్ధంతి సభలో నివాళులర్పించిన జనవిజ్ఞాన వేదిక



బాపట్ల రూరల్,మేజర్‌న్యూస్: భగత్ సింగ్ అభ్యుదయ భావజాలం ఆనాడే కాదు నేటి కూడా భారతదేశానికి అవసరమని రానున్న 2024 సర్వసత్తాక ఎన్నికల నేపథ్యంలో ఓటు హక్కు ఒక వజ్రాయుధం అని అభ్యుదయ భావాల వేదిక, జన విజ్ఞాన వేదిక, ఊరురా జన విజ్ఞానం రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వర రెడ్డి అన్నారు. భగత్ సింగ్ 93వ వర్ధంతి సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా బాపట్ల జిల్లా బేతపూడి గ్రామంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ భారత స్వాతంత్ర ఉద్యమంలో చరిత్రలో భగత్ సింగ్ అమరత్వం ఒక మహోజ్వల ఘట్టం అని అన్నారు. ప్రజాస్వామ్యం, సెక్యులరిజం ,సోషలిస్టు భావన ప్రజల్లో పెరగాలని వెంకటేశ్వర రెడ్డి కోరారు. భగత్ సింగ్ అభ్యుదయ భావజాలం స్ఫూర్తి నేటి సమాజానికి మార్గదర్శకం అని అన్నారు. భగత్ సింగ్ అభ్యుదయ భావాన్ని ప్రత్యేకంగా అధ్యయనం చేయాలని ఆయన వ్రాసిన వీలునామాను అందరు చదవాలని కోట వెంకటేశ్వర రెడ్డి విజ్ఞప్తి చేశారు. మతమౌఢ్యం పట్ల వ్యతిరేకత లౌకిక తత్వం సామ్రాజ్యవాద వ్యతిరేకత ప్రజాస్వామ్య దృక్పథం సమ సమాజ భావన నేటి యువత కలిగి ఉండాలని కోట వెంకటేశ్వర రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు శ్రీనివాసరావు, కోట వెంకన్న , వాసాల వెంకటేశ్వర్లు , నాయుడు సుబ్బారెడ్డి, ఏడుకొండలు శివరామ కృష్ణారెడ్డి, గెల్లి నాని, తుమ్మ ఏడుకొండలు, కోట ఎర్రంకిరెడ్డి, కుంచాల లక్ష్మారెడ్డి , ఆసోది తదితరులు పాల్గొన్నారు

## అభ్యర్థి వ్యక్తిత్వాన్ని చూసి ఎన్నుకోండి

### - తెదేపా ఎంపీ అభ్యర్థి



బాపట్ల, మేజర్‌న్యూస్:ఎక్కడ పుట్టామన్నది కాదు. జనాలకి ఎంత వరకు సేవ చేస్తున్నాం అన్నది ము ఖ్యం. రాజీవ్ గాంధీ ఎక్కడ పుట్టా డు,,ఎక్కడ ఉంటాడు?? మరి కేరళ లో ఎంపీ గా ఎలా పోటీచేసి గెలి చారు?? ఇదంతా వైసీపీ ఎంపీ నంది గాం సురేష్ ఆడిస్తున్న డ్రామా మాత్రమే ఇక్కడ వైసీపీ, టీడీపీ ఎంపీ అభ్యర్థుల వ్యక్తిత్వాలను చూసి ఎన్నుకోండి అని పిలుపునిచ్చారు తెదేపా పార్లమెంట్ అభ్యర్థి టీ కృష్ణ ప్రసాద్.

# ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే శాఖాపరమైన చర్యలు ఉంటాయి

## జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్



బాపట్ల, మేజర్‌న్యూస్: ఎన్నికల నియమావళిని దృష్టిలో ఉంచుకొని పోలీస్ అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని, నియమావళిని ఉల్లంఘించిన పోలీసులను ఉపేక్షించబోమని, వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పోలీసులను హెచ్చరించారు. జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఎస్పీ పోలీస్ శాఖ అనుసరించవలసిన ఎన్నికల నియమావళిని గురించి వివరించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం విడుదల చేసిన ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా అనుసరించాలన్నారు. ఎన్నికలలో శాంతి భద్రతలను పరిరక్షిస్తూ క్రమశిక్షణకు మారుపేరైన పోలీస్ శాఖ దీనికి అతీతం కాదని, పోలీస్ శాఖలో విధులు నిర్వహించే వారే మరింత కచ్చితత్వంతో నియమావళిని అనుసరించాలన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ఎన్నికల సంఘం నియమావళికి లోబడి విధులు నిర్వహించాలన్నారు. అప్పుడే ఇతరులకు కూడా మార్గదర్శకంగా ఉంటామన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే వారిని ఉపేక్షించబోమన్నారు. అటువంటి వారిపై ఎన్నికల సంఘం తీసుకునే చర్యలతో పాటుగా పోలీస్ శాఖపరమైన కఠిన చర్యలు కూడా తీసుకుంటామని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులు, సిబ్బందిని హెచ్చరించారు. కనుక పోలీస్ శాఖలో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళిని క్షుణ్ణంగా తెలుసుకుని దానికి అనుగుణంగా విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. బాపట్ల జిల్లా, సంతమాగులూరు సర్కిల్ పరిధిలోని బల్లికురవ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న పి.నాగ శివారెడ్డి పై ఇటీవల వచ్చిన ఆరోపణలపై స్పందిస్తూ కిరాణా షాపులో వ్యక్తి మీద దురుసుగా వ్యవహరించిన విషయంలో ఇప్పటికే శాఖాపరమైన చర్యలు తీసుకున్నామని, పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతేకాకుండా రాజకీయ నాయకులు వచ్చి సదరు ఎస్ఐ కు శాలువాను కప్పినట్లు వచ్చిన ఆరోపణలపై కూడా విచారణ జరుపుతున్నామన్నారు. ఇప్పటికే ఎస్ఐకి షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. బాపట్ల డి.ఎస్.పి సిహెచ్ మురళీకృష్ణ ని ప్రత్యేక దర్యాప్తు అధికారిగా నియమించి విచారణ చేపట్టామన్నారు. విచారణ ముగిసిన అనంతరం విచారణ అధికారి ఇచ్చే నివేదిక ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. క్రమశిక్షణ, నియమ నిబంధనలు ఆచరించే విషయంలో పోలీస్ శాఖ ఇతరులకు ఎప్పుడు మార్గదర్శకంగా ఉండేలాగా చేస్తామని తెలిపారు.

# ప్రశాంతంగా అయిదవ రోజు పది పరీక్షలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా జరుగుచున్న పదవ తరగతి వార్షిక పరీక్షల లో భాగంగా భట్టిప్రోలు మండల పరిధిలో ని ఐదు పరీక్ష కేంద్రాల లో పరీక్షలు ప్రశాంతంగా శనివారం 5 వ రోజు జరిగాయని మండల విద్యాశాఖ అధికారి పులి లాజరు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు పరీక్షా కేంద్రాలలో 717 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా 697 మంది మాత్రమే పరీక్షల లో పాల్గొన్నారన్నారు.20 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారని ఆయన తెలిపారు. భట్టిప్రోలు తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో 194 మందికి193 మంది,వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 116 మందికి గాను 115 మంది,పెదపులివరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 121మందికి 121మంది, ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 83 మందికి 83 మంది,కార్మూరు-పల్లికోన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 203 మందికి గాను 185 మంది విద్యార్థులు మాత్రమే పరీక్షలకు హాజరైనట్లు ఎంఈఓ లాజర్ తెలిపారు. సప్లమెంటరీ పరీక్షలకు ఐదు సెంటర్లలో 87 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 50 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు 37 మంది గైరుహాజలైనట్లు ఎం ఈ ఓ తెలిపారు.ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా ఐదు సెంటర్లలో ఏర్పాట్లు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. భట్టిప్రోలు ఎస్ ఐ కాసుల శ్రీనివాసరావు తన సిబ్బందితో పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

# గంగమ్మతల్లి దేవస్థానం ఉత్సవాల్లో ఎంపీపీ మూడమంచు



సిఎస్ పురం, మేజర్‌న్యూస్: మండలకేంద్రమైన సిఎస్ పురం పట్టణంలో నూతనంగా నిర్మించిన గంగమ్మతల్లి దేవస్థానం విగ్రహప్రతిష్ఠ ఉత్సవాల సందర్భంగా శుక్రవారం రాత్రి మండలపరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కళశారాధన మండపంలో పూజలు నిర్వహించి అనంతరం గంగమ్మతల్లి ప్రతిష్ఠ విగ్రహం, ఉత్సవవిగ్రహం శిఖరకలశం గ్రామోత్సవం సందర్భంగా జరిగిన పూజాకార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం దేవస్థానం కమిటీ పెద్దలు నిర్వాహకులు ఎంపీపీని,నాయకులను సత్కరించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, మేకల చినతిరపతయ్య యాదవ్(మేకలబాలు)కుక్కల తిరపతయ్య, షేక్ బుజ్జి, పులిమిఆదినారాయణ,మితికాల గురవయ్య,నన్నసాని గుంటయ్య యాదవ్, బొట్లాచిరంజీవి,కె.శ్రీను,పలువురు నాయకులు దేవస్థానం కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## పదిమంది వైసీపీలో చేరిక



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు గ్రామానికి చెందిన పద్మశాలీ సామాజిక వర్గానికి చెందిన10 కుటుంబాలు వారు తెలుగుదేశం పార్టీని వీడి బండారు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ వేమూరు నియోజకవర్గ అభ్యర్థి వరికూటి అశోక్ బాబు సమక్షంలో శనివారం పార్టీలో చేరారు.ఈ సందర్భంగా అభ్యర్థి వరికూటి అశోక్ బాబు పార్టీలోనికి చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి అనంతరం మాట్లాడుతూ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తా మని,వేమూరు నియోజకవర్గంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.పార్టీలో చేరినవారు. ఒగ్గి హనుమంత రావు,జొ న్నాదుల రామారావు, బట్టు రాజేష్,జం జనం సూరిబాబు,షేక్ హుస్సేన్,కాగిత జగన్మోహన్, కొన్నిపాటి మురళి, తిరువీధుల బుల్లయ్య,కోదాటి శంకరు న్నారు.ఈ కార్యక్రమంలో పడమట శ్రీనివాసరావు,కుందేటి రమేష్,వి ఆనంద్ తదితరులు ఉన్నారు.

# చుండూరు మండల గ్రామలలో డాక్టర్ అఖిలేష్ ఎన్నికల ప్రచారము



చుండూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: చుండూరు మండలం,పెనుగుదురుపాడు,కె న్ పల్లి గ్రామాల లో మాజీమంత్రి,నక్కా ఆనందబాబు తనయుడు డాక్టర్ నక్కా.అఖిలేష్ చుండూరు మండలము,పెనుగుదురుపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ,జనసేన నాయకులతో కలసి ఇంటి,ఇంటికి వెళ్లి సూపర్ 6 పథకాలు ప్రచారంచేశారు.వేమూరు నియోజకవర్గం భావితరాల భవిష్యత్తు కొరకు అహర్నిశలు శ్రమిస్తూ,ఎన్ని అడ్డంకులు ఎదురైన ధైర్యంగా, సాహసోపేతంగా ఎదుర్కొంటున్న మన నాయకుడు మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు నాయకత్వాన్ని బలపరిచే ప్రచార కార్యక్రమం ప్రారంభం లో భాగంగా ఉమ్మడి తెలుగుదేశం పార్టీ, జనసేన 2024-ఎన్నికల ప్రచార కార్యక్రమం ఈరోజు చుండూరు మండలం, పెనుగు దురుపాడు,కె న్ పల్లి గ్రామంలోని ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకొని,బాబు సూపర్ 6 కరపత్రం అందచేసి ప్రజలకు వివరించి,వారికి అవగాహన కల్పించిన మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు గారి తనయుడు డా.నక్కా అఖిలేష్ బాబుషూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంను ఉమ్మడి తెలుగుదేశం-జనసేన పార్టీ లు హామీగా ఇస్తున్న బాబు సూపర్ -6 పథకాలలో భాగమైన మహాశక్తి. 18 సం.పైబడిన ప్రతి స్త్రీకి "ఆడబిడ్డ నిధి" క్రింద నెలకు రూ 15 వందలు వారి ఖాతాలో జమ చేయడం."తల్లికి వందనం" పథకం క్రింద ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూ 15 వేలు అందివ్వడం. "దీపం" పథకం క్రింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందివ్వడం, "ఉచిత బస్సు ప్రయాణం" పథకం ద్వారా మహిళలందరికీ టికెట్టు లేని ప్రయాణం, యువగళం. ఆంధ్రప్రదేశ్ లోని నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన ప్రతి నిరుద్యోగికి యువగళం నిధి క్రింద నెలకు రూ.3 వేలు,అన్నదాత పథకం, అన్నదాత పథకం క్రింద ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి రైతుకి ఏడాదికి రూ.20 వేలు ఆర్థిక సాయం, ఇంటింటికి నీరు, ఇంటింటికి మంచినీరు పథకం క్రింద ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్, బి సి లకు రక్షణ చటం, బి సి లకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్నివిధాలా అండగా నిలవడం పూర్ టు రిచ్, పేదలను సంపన్నులను చేయడం, ఐదేళ్ల కాలంలో పేదల ఆదాయాన్ని రెట్టింపు చేయడం లక్ష్యమన్నారు. ఈ ఉమ్మడి పార్టీ ల సూపర్ 6 కార్యక్రమం గురుంచి అందరిలో చర్చ జరిగే విధానంలో అదేవిధంగా సైకిల్ గుర్తుపై ఓటు వేసే విషయంలో ప్రజలకు చైతన్యం కలిగించే విధానంలో మనమందరం భాగస్వాములు కావాలి.రానున్న ఎన్నికలలో ఉమ్మడి తెలుగుదేశం పార్టీ-జనసేన పార్టీ అభ్యర్థి గా పోటీచేయుచున్న నక్కా ఆనందబాబు గారిని సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు ను వేసి మా నాన్నను గెలిపించవలసిందిగా కోరుచున్నానన్నారు.ఈ కార్యక్రమం లో చుండూరు మండల,పెనుగుదురుపాడు,కె న్ పల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, యువత,యువకులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# నామినేషన్ల ప్రక్రియపై పూర్తి అవగాహన పెంచుకోవాలి

- రిటర్నింగ్ అధికారులు, ఏఆర్వోలకు వర్క్‌షాప్‌లో కలెక్టర్ దినేష్ కుమార్
- జిల్లా స్థాయి ఎన్నికల కమాండ్ కంట్రోల్ కేంద్రం సందర్శన



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నామినేషన్ల ప్రక్రియపై రిటర్నింగ్ అధికారులకు సమగ్ర అవగాహన అవసరమని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. ఈ దిశగా పార్లమెంటుతో పాటు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు, ఏఆర్వోలకు శనివారం స్పందన హాలులో ప్రత్యేక వర్క్ షాప్ నిర్వహించారు. నామినేషన్ల స్వీకరణ, ఈ ప్రక్రియలో అవసరమైన అధికారులతో ప్రత్యేకంగా నమూనా (డెమో) నిర్వహించారు. నామినేషన్లు స్వీకరించేటప్పుడు తప్పనిసరిగా ఎలక్షన్ కమిషన్ నిర్దేశించిన చెక్ లిస్ట్‌ను అనుసరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. అభ్యర్థుల ఫోటోలు గత మూడు నెలలలోపు దిగినవిగా స్పష్టంగా కనిపిస్తూ ఉండాలని చెప్పారు. బ్యాలెట్ పేపర్ల పైన వారి పేరు ఏ విధంగా ఉండాలో డిక్లరేషన్‌లో పొందుపరచవలసిన విషయాలు సరిగ్గా ఉన్నాయో లేవో జాగ్రత్తగా పరిశీలించుకోవాల్సి ఉంటుందని ఆయన చెప్పారు. కేవలం ఎన్నికల ఖర్చుల నిమిత్తం తాజాగా తెరిచిన బ్యాంకు ఖాతా వివరాలను కూడా నిశితంగా పరిశీలించాల్సి ఉంటుందన్నారు. నామినేషన్లను ప్రతిరోజు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల లోపు మాత్రమే స్వీకరించాల్సి ఉంటుందని, ప్రతిరోజు వచ్చిన నామినేషన్ల వివరాలను నోటీసు బోర్డులో స్పష్టంగా తెలియజేస్తూ ఉండాలని చెప్పారు. శుభ ముహూర్తాలు, చివరి రోజు డెడ్ లైన్ లోపు నామినేషన్లు దాఖలు చేయడానికి అభ్యర్థులు వచ్చినప్పుడు ఎలాంటి వివాదాలకు తావు లేకుండా మరింత అప్రమత్తంతో వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. నామినేషన్ పత్రాలను జాగ్రత్తగా భద్రపరుచుకోవడం కూడా కీలకమని సూచించారు. సువిధ పోర్టల్ ద్వారా కూడా నామినేషన్లు, అఫిడవిట్లు, ఎన్నికల ప్రచారానికి అనుమతులను అభ్యర్థులు కోరవచ్చని, అనుమతుల మంజూరు విషయంలో ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. డమ్మీ నామినేషన్ పత్రాలను ఈ సందర్భంగా ఆర్వోలకు ఇచ్చి వాటిని నింపటం, తప్పులను గుర్తించడంపై వారి టీములకు ప్రత్యేక పరీక్షను కూడా నిర్వహించారు. నియోజకవర్గంపై సమగ్ర పర్యవేక్షణ లోపిస్తే ఆర్.వో.లకు షోకాస్ నోటీసులు ఇస్తానని కలెక్టర్ హెచ్చరించారు. సి-విజిల్ యాప్ ద్వారా వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, అసిస్టెంట్ కలెక్టర్ శౌర్య మన్ పటేల్, డిఆర్ఓ ఆర్. శ్రీలత, ఎన్నికల సంబంధిత నోడల్ అధికారులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన జిల్లాస్థాయి ఎన్నికల కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని వీరందరూ వీక్షించారు.

## మంత్రి డబ్బు మాయం?!

మొదటి పేజీ తరువాయి వస్తాయని గ్రహించి 5 కోట్ల రూపాయల డబ్బు మాయమైన విషయంపై ఎక్కడా ఫిర్యాదు చేయకుండా తమకు ఉన్న అధికార బలంతో డబ్బు మాయం వెనుక ఉన్న సూత్రధారులపై విచారణ మొదలుపెట్టినట్లు సమాచారం. సింగరాయకొండలోని ఓ కళాశాల నుంచి 5 కోట్ల రూపాయల నగదును నిల్వ ఉంచడం ఆ నగదు మాయం కావడంపై జిల్లా వ్యాప్తంగా చర్చ జరుగుతున్నా డబ్బులు ఎందుకు నిల్వ చేశారు. ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపరిచేందుకా అనే కోణంలో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ దృష్టి సారించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## భగత్ సింగ్‌కి ప్రజా సంఘ నేతలు నివాళి



టంగుటూరు, మేజర్‌న్యూస్ : టంగుటూరు సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శనివారం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సిఐటియు మండల కార్యదర్శి వి. మోజెస్ అధ్యక్షతన జరిగింది. యుటిఎఫ్ జిల్లా సీనియర్ నాయకులు టీ.నారాయణరావు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టంగుటూరు రాము, పంచాయతీ యూనియన్ నాయకులు పి. శ్రీనివాస్, బిల్లింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు చేజెర్ల మాధవరావు, ఏవీ నరసింహారావు, గడ్డం సాల్మన్ దేవరపల్లి వెంకటేశ్వర్లు, కొల్లాబత్తిన శ్రీను, ఎం. యానాది, ఎం. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అన్నాను గెలిపించాలని దివ్యాంగుల సంఘం ప్రచారం



పొదిలి, మేజర్‌న్యూస్: మార్కా పురం నియోజకవర్గం వైకాపా అభ్యర్థి అన్నా రాంబాబు ఒంగోలు ఎంపీ అభ్యర్థి భాస్కర్ రెడ్డి లను గెలిపించాలని కోరుతూ శనివారం పొదిలి కాలేజీ రోడ్డు శ్రీపతి నగర్‌లో వైఎస్ఆర్సిపి దివ్యాంగుల విభాగం పొదిలి మండల అధ్యక్షులు దేవెళ్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా అంజలి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల హామీలను 95 శాతం అమలు చేశారని ఆయన గుర్తు చేశారు. వైకాపా ప్రభుత్వం లోనే సంక్షేమ పథకాలు అమలు అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం నాయకులు శ్రీను, నరసింహ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవకే రాజకీయాలలోకి వచ్చా : అన్నా రాంబాబు



మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రజా సేవే లక్ష్యంగా రాజకీ యాల్లోకి వచ్చానని, మార్కా పురం నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, రాబోయే ఎన్నికల్లో ఆశీర్వదించమని మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సిపి అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. శనివారం మార్కా పురం పట్టణంలోని పలు వీధుల్లో ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం చేసిన మంచి పనులను వివరించి రేపు జరగబోయే ఎన్నికల్లో ఆశీర్వదించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వైసీపీ ముఖ్య నాయకులు, వైసీపీ ప్రజా ప్రతినిధులు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, ఎంపిటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, కో-ఆప్షన్ సభ్యులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏఎంసి వైస్ చైర్మన్లు, డైరెక్టర్‌లు, మున్సిపాలిటీ చైర్మన్,వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ మెంబర్లు,పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, సభ్యులు, రాష్ట్ర,జిల్లా కమిటీ సభ్యులు, మండల పార్టీ కన్వీనర్‌లు, కమిటీ సభ్యులు, పార్టీ అనుబంధ విభాగాల సభ్యులు, జేసీస్ ఇంచార్జిలు, సచివాలయ కన్వీనర్‌లు, సోషల్ మీడియా సభ్యులు, గృహ సారదులు,వైసీపీ కుటుంబసభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామ్రాజ్యవాద వ్యతిరేకతే నిజమైన దేశభక్తి : రాజశేఖర్

భగత్‌సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌లకు పిడిఎస్‌యు ఘన నివాళి




ఒంగోలు, మేజర్‌న్యూస్: భారతదేశ సంపదను దోచుకోవడానికి భారతదేశంలోని బడా పెట్టుబడిదారులు, సామ్రాజ్యవాద దేశాలు కలసి మన దేశం మీద దండయాత్ర చేస్తున్నాయని వీటికి వ్యతిరేకంగా పోరాడటమే నిజమైన దేశభక్తి అని, అందుకు మార్గ నిర్దేశకులుగా భారత స్వాతంత్ర పోరాటంలో తమ విలువైన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల స్ఫూర్తితో విద్యార్థులు, యువకులు ముందుకు నడవాలని పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు ఎల్. రాజశేఖర్ పిలుపునిచ్చారు. భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవుల 93వ వర్ధంతి సభ సందర్భంగా ఒంగోలు నగరంలో స్థానిక చర్చి సెంటర్ నందు కాగడాలతో భగత్ సింగ్‌కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాజశేఖర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ జాలన్న, జిల్లా అధ్యక్షులు వెంకటేష్, ఒంగోలు నగర అధ్యక్షులు కోటయ్య, మహిళా సంఘం నాయకులు అమ్మాజీ,మహేశ్వరి, పివైఎల్ జిల్లా అధ్యక్షులు వి రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణే ఏకేయూ ప్రధాన ధ్యేయం

### ఏకెయులో మొక్కలు నాటిన ప్రొఫెసర్ అంజిరెడ్డి

ఒంగోలు, మేజర్‌న్యూస్: నేటి వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా సమాజాభ్యుద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ మారెడ్డి. అంజిరెడ్డి అన్నారు. శనివారం విశ్వ విద్యాలయ ప్రాంగణంలో ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ డాక్టర్ మండే. హర్ష ప్రీతం కుమార్ దేవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ అంజిరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలను నాటాలని కోరారు.

మరొక విశిష్ట అతిథి, ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు మాట్లాడుతూ గ్లోబల్ వార్మింగ్ నివారణలో విద్యార్థులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు భాగస్వాములై పనిచేసి పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. రాజ మోహన్‌తో పాటు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## తమలపాకులోని ఔషధ గుణాలు.. పిల్లల ఆరోగ్యం...?

తమలపాకులో ఎన్నో ఔషధ గుణాలున్నాయి. పిల్లలకు వచ్చే జ్వరం నుంచి ఉపశమనం లభించాలంటే.. తమలపాకు రసంలో కస్తూరిని కలిపి పేస్ట్‌లా చేసుకుని తేనెతో కలిపి ఇవ్వడం చేస్తే జ్వరం తగ్గి పోతుంది. దగ్గు, జలుబును కూడా ఇది నయం చేస్తుంది. తమలా పాకును కాసింత వేడి చేసి అందులో ఐదు తులసీ ఆకులను ఉంచి నులిమి రసం తీసుకుని 10 నెలల పిల్లలకు 10 చుక్కలు రోజూ ఉదయం, సాయంత్రం ఇస్తే జలుబు, దగ్గు నయం అవుతుంది. తమలపాకును రుబ్బుకుని కీళ్లవాతం, మోకాళ్ల నొప్పులకు పూతలా వేసుకుంటే.. నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. తమల పాకు రసం 15 మిల్లీ తీసుకుని వేడినీటిలో కలిపి తీసుకుంటే ఉబ్బసం, తలనొప్పి, కడుపునొప్పి నయం అవుతుంది. శొంఠి, మిరియాలును సమంగా తీసుకుని తమల పాకు రసంలో తేనే కలుపుకుని తీసిస్తే ఆస్తమా నయం అవుతుంది. ఊపిరితిత్తులకు సంబంధిత రోగాలను నయం చేసుకోవాలంటే.. తమలపాకు రసం, అల్లం రసం సమానంగా తీసుకుంటే ఉపశమనం లభిస్తుంది. పిల్లల్లో అజీర్తికి చెక్ పెట్టాలంటే తమలపాకుతో మిరియాలు చేర్చి కషాయం తీసుకుంటే సరిపోతుంది.


పేటేరు గ్రామపంచాయతీ - రేపల్లె మండలం, రేపల్లె.

**టెండర్ ప్రకటన** 23-03-2024

బాపట్ల జిల్లా రేపల్లె మండలం పేటేరు గ్రామపంచాయతీ పరిధిలో ఈ క్రింది ఇవ్వబడిన టెండర్ పద్ధతిన పోస్టుల భర్తీకి అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించటం జరుగుతుంది.

| వ. నెం | పని వివరములు | సంఖ్య |
|---|---|---|
| 1. | పారిశుద్ధ్య సిబ్బంది ఖాళీలు | 3 |
| 2. | మోటరు ఆపరేటర్‌లు, పైప్‌లైన్ ఫిట్టర్‌లు | 2 |
| 3. | చేతిపంపుల రిపేరు వర్కర్ | 1 |
| 4. | ఎలక్ట్రీషియన్ | 1 |
| 5. | పారిశుద్ధ్య ట్రాక్టర్ డ్రైవర్ | 1 |

పై పోస్టులకు గాను 01.04.2024 నుండి 31.03.2025 వరకు టెండర్ పద్ధతిపై పని చేయుటకు దరఖాస్తులు చేసుకునేందుకు ఈనెల 23వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు దరఖాస్తులు చేసుకోవాలి. దరఖాస్తుల పరిశీలన ఈనెల 24వ తేదీ ఉంటుంది. పూర్తి వివరాలకు గ్రామపంచాయతీ కార్యాలయంలో సంప్రదించగలరు.

కార్యదర్శి,
గ్రామపంచాయతీ పేటేరు.

## మంత్రివర్గం నుండి కొట్టు సత్యనారాయణను తొలగించాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: అపరిమితమైన దేవాదాయ శాఖకు సంబంధించిన,న్యాయాన్ని,ధర్మాన్ని సత్యాన్ని, సమాధి కట్టేందుకు ప్రయత్నిస్తున్న రాష్ట్ర మంత్రి కొట్టు సత్యనారాయణ పనితీరుపై సిబిఐతో విచారణ జరిపించాలని దేశ ప్రధాని,రాష్ట్రపతిని అర్థించినట్లు రాష్ట్ర జనతాదళ్ అధ్యక్షుడు తాతా సాయిబాబు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజులు పోయారు,రాజ్యాలు పోయాయి, వాళ్ల కట్టించిన దేవాలయాలు,దేవాదాయ మాన్యాలు, పరగణాలు ఉన్నాయి. ప్రజాస్వామ్యం ఏర్పడిన తరువాత 1957లో దేవుని మాన్యాలను, దేవాలయ అర్చకులకు హద్దులు ఏర్పాటు చేయడం జరిగింది.1977లో అర్చకు లకు సర్వహక్కులు ఇవ్వడం జరిగింది. అనంతపురం జిల్లాలో జగన్మోహన్ రెడ్డి బ్రాహ్మణులకు సర్వహక్కులు ప్రకటిస్తే అది చెల్లదని న్యాయాన్ని, ధర్మాన్ని అపహాస్యం చేసే విధంగా మంత్రి కొట్టు సత్యనారాయణ ప్రవర్తిస్తున్నారన్నారు.అటువంటి మంత్రి సత్యనారాయణ ను మంత్రి వర్గం నుండి తొలగించి పేద రైతులను, అర్చకులను ఆదుకోవాలని సాయిబాబు విజ్ఞప్తి చేశారు.

# గ్రామ వాలంటీర్లులారా హద్దులు దాటద్దని విజ్ఞప్తి: తూనుగుంట్ల



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ లో ఉన్నత చదువులు చదివి,ఉద్యోగ అవకాశాలు లేక కేవలం రూ 5 వేల పారితోషకంతో వెట్టి చాకిరీ చేస్తున్న గ్రామ వాలంటీర్లులారా హద్దులు దాటి ఇబ్బందులకు గురికావద్దని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా వాలంటీర్లకు హితవు పలికారు. శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను అతిక్రమించి, వాలంటీర్లు అధికార పార్టీకి ప్రచారం చేయవద్దని, తమ భవిష్యత్ పాడుచేసుకోవద్దన్నారు. ఎవరైనా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వాలంటీర్లుంటే వారి ఫోటోలను, వివరాలను ఎన్నికల కమీషన్ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు సాయిబాబా తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే సుమారు 200 మంది వాలంటీర్లను ఎన్నికల కమీషన్ డిస్మిస్ చేసిన విషయం మర్చిపోవద్దని,ప్రజా ప్రాతినిధ్య చట్టం అనుసరించి అధికార పార్టీకి అనుకూలంగా ప్రచారం చేస్తున్న వాలంటీర్లపై సెక్షన్ 123,129,134 (ఏ) క్రింద క్రిమినల్ కేసులు నమోదు చేసి ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంటుందని అన్నారు.ఈ కేసుల ఫలితంగా భవిష్యత్తులో మంచి ఉద్యోగ అవకాశాలు కోల్పోయే పరిస్థితి ఉంటుందని,ప్రజల డబ్బు వేతనాలుగా తీసుకుంటూ,పార్టీకి పనిచేయటం సరికాదన్నారు. వాలంటీర్లు అధికార పార్టీ తరపున ప్రచారం చేసినట్లు చూసిన వెంటనే ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు ఫోటోలు తీసి చర్యలకు కోసం ఎన్నికల కమీషనకు ఫిర్యాదు చేస్తామని సాయిబాబా అన్నారు. రాష్ట్రంలో రానున్న ఎన్నికలలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఏర్పడుతుందని,వాలంటరీ వ్యవస్థను ప్రక్షాళన చేసి, మంచి వేతనాలతో వాలంటీర్లకు గౌరవం కల్పిస్తానన్న చంద్రబాబు నాయుడు మాటలను నమ్మి,వాలం టీర్లు మంచి భవిష్యత్ కు పునాదులు వేసుకోవాలని సాయిబాబా హితవు పలికారు. అధికార పార్టీ నాయకుల మాటలు నమ్మి వాలంటీర్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొనవద్దని,తమ భవిష్య త్ పాడు చేసుకోవద్దని,ఎన్నికల కమీషన్ చర్యలకు గురికావద్దని సాయిబాబా హితవు పలికారు. ఈ సమావేశంలో కూటమి నాయకులు కనపర్తి సుందర రా వు,బట్టు మల్లికార్జునరావు, యర్రం శెట్టి కరుణ శ్రీనివాస రావు,ఆదిన బసవ పు న్నయ్య,తొక్కు శ్రీనివాసరావు లు, యడ్ల జయశీలరావు, ఇబ్రహీం బేగ్, జంగం శ్యాంసన్, సయ్యద్ కలాం, కటకం కుమారస్వామి, కొన్నిపాటి లోకాన ంద్,వెల్బూరి నాగేశ్వర రావు, బలిజేపల్లి అర్జున రావు,వెల్బూరి వెంకట్రావు,చల్లా నాగరాజు, ఇంతియాజ్, శంషుద్దీన్, కళాధర్, గాత్రం నారాయణ, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## పార్లమెంటు అభ్యర్థి కృష్ణప్రసాద్ కు సన్మానం



కర్లపాలెం ,మేజర్‌న్యూస్: టీడీపీ, బీజేపీ, జనసేన బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి టి. కృష్ణ ప్రసాద్ ను టీడీపీ నాయకులు ,జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి శాలువతో ఘనంగా సత్కరించారు.బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయకు కృష్ణప్రసాద్ శనివారం సాయంత్రం చేరుకొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి పార్లమెంట్ అభ్యర్థి కృష్ణప్రసాద్ కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుకుదేవ్ లకు నివాళులర్పించిన తాండ్ర



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం విజయలక్ష్మి పురం లోని బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం కార్యాలయంలో అమరవీరుల దినోత్సవం సందర్భంగా షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు మరియు సుఖదేవ్ ల చిత్ర పటాలకు పూలమాలలతో ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ 23 మార్చ్ 1931 వ తేదీన అప్పటి ఆంగ్లేయులకు వ్యతిరేకంగా భారతదేశ స్వాతంత్ర్యం కోసం వీరోచితంగా పోరాడిన భగత్ సింగ్, రాజ్ గురు మరియు సుఖదేవ్ లను ఉరి తీసిన రోజును దేశ వ్యాప్తంగా అమరవీరుల దినోత్సవంగా జరుపుకుంటున్నారు. అని తెలియ జేసి, ఈరోజు బాపట్ల లో మాజీ సైనికుల ఆధ్వర్యంలో అలాంటి అమర వీరులకు నివాళులు అర్పించు కోవటం సంతోషదాయకం అని తెలియజేశారు. దేశం కోసం ఉరి తాడు ను సైతం ముద్దాడి వీరమరణం పొందిన భగత్ సింగ్ లాంటి అమరుల త్యాగాలను స్మరించు కొని భారత దేశ అభివృద్ధికి ప్రతి భారతీయుడు తోడ్పడాలని బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర పిలుపునిచ్చారు. అంతిమంగా అమర వీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి జోహార్లు అర్పించి భారత మాతకు జేజేలు పలికారు. కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గారావు, కృష్ణా రావు, అబ్దుల్ రజాక్, పసుపులేటి ప్రసాద్, పి రాధాకృష్ణ మూర్తి, కే ఆంజనేయులు, డి వెంకటేశ్వర్లు, ఈవూరి చంద్ర మోహన్, ఎస్విఐ శ్రీనివాసరావు, కర్రీ సుబ్బారావు మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

## విప్లవ వీర కిశోరం భగత్ సింగ్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పిన్నవయసులోనే దేశం కోసం ప్రాణత్యాగం చేసి అమరుడయ్యారు భగత్ సింగ్ ఆయన భారతీయ పౌరుషానికి ప్రతీక ప్రజలలో తిరుగుబాటు స్ఫూహను కలిగించారు ఆయన రుణం భారతదేశం ఎన్నటికీ తీర్చుకోలేనిది విప్లవ మార్గాన్ని ఎంచుకొని అలుపెరగని పోరాటం చేశారు ఆయన దేశభక్తి అజరామరమైనది ఆయన సమసమాజాన్ని కాంక్షించారు. మత ప్రమేయం లేని దేశం కోసం కలలు కన్నారు. ఆయన ఆలోచనల నుండి మనమంతా ప్రేరణ పొందాలి. భారత దేశ బంగారు భవిష్యత్తు దార్శనికుడు ఆయన.భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా శనివారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో మండల కార్యాలయం వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయి బాబు న్యాయవాది జమ్ముడ్ బాషా, రామకోటేశ్వర రావు, సురేష్,దాసరి లక్ష్మి పాల్గొన్నారు.

## టీడీపీ వర్క్ షాప్‌లో గోరంట్ల, నారపుశెట్టి



దర్శి, మేజర్‌న్యూస్: విజ యవాడలోని ఎ1 కన్వె నషన్ నందు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశం లో ఎన్ని కల ఊహ్యం, గురుంచి చంద్రబాబు నియోజ కవర్గం ఇం చార్జ్‌లకు దిశ నిర్దేశం చేశారు. ఈ సమావే శంలో దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ గోరంట్ల రవికుమార్, మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఒంగోలు పార్లమెంట్ అధికార ప్రతి నిధి సంగ తిరుపతిరావు, టిడిపి నాయకులు పాల్గొ న్నారు.

## భగత్ సింగ్ 93వ వర్ధంతి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: భగత్ సింగ్ 1907 సెప్టెంబర్ 28న భారతదేశం, పాకిస్తాన్ మధ్య బార్డరు బంగా గ్రామంలో జన్మించాడని మండల సిపిఎం పార్టీ నాయకులు రాయల మాలకొండయ్య అన్నారు. శనివారం భగత్ సింగ్ 93వ వర్ధంతి పురస్కరించుకొని రామలింగాపురం గ్రామంలో భగత్ సింగ్ చిత్రపటానికి రైతు సంఘం నాయకులు గజ్జల మాలకొండ రెడ్డిపూలమాలవేసి నివాళులర్పించారు. అనం తరం వర్ధంతి కార్యక్రమంలో మాలకొండయ్య మాట్లాడుతూ ఆయన స్ఫూర్తితో జీవించాలన్నారు. ఆలోచనలను కాదని బ్రిటిష్ పాలకులకు సింహ స్వప్నంగా నిలిచాడని మండల సిపిఎం పార్టీ నాయకులు రాయల మాలకొండయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రామలింగాపురం శాఖ కార్యదర్శి రాయల రమాదేవి, శాఖ సభ్యులు కాకర్ల ధన లక్ష్మి, బుసిరెడ్డి తిరుపతిరెడ్డి, రైతు నాయకులు తాటిరెడ్డి శ్రీనివాసులు, వృత్తిదారుల సంఘం నాయకులు రాయల చెంచు నారాయణ, రాయల పూజిత్తు పాల్గొన్నారు.

## వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ గోపి రాజు యాదవ్‌పై దాడి



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలో ఉప్పుమాగులూరు పంచాయతీ సోమవరపాడు గ్రామం బల్లికురవ మండలం వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ గోపి రాజు యాదవ్‌పై శనివారం కొందరు కత్తులతో దాడులు చేసినట్లు బాధితుడు వెల్లడించాడు. వివరాలలోకి వెళితే వేమవరం నాలుగోడ్ల జంక్షన్‌లో కొందరు వ్యక్తులు దాడి చేసి గాయపరిచటంతో గోపిరాజు తలకు బలమైన గాయం అయ్యింది. వైద్యం కొరకు అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం ఒంగోలులోని రిమ్స్ హస్పిటల్‌కి తరలించినట్లు సమాచారం. ఈ దాడి గల కారణాలు పలువురు వైకాపా శ్రేణులు తెలిపిన వివరాలు ఇటీవల మేదరమెట్ల వద్ద సిద్ధం సభ నిర్వహించినపుడు చంద్రబాబుపై వ్యతిరేకంగా పోస్టులు పెట్టినందుకు టిడిపి వర్గీయులు దాడి చేసి గాయపరిచారని ఆరోపిస్తున్నారు.ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి గుడి భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన అడిషనల్ ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రణాళిక బద్ధంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ పోలీస్ అధికారులకు సూచించారు. సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్ళ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ దేవాలయము వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అద్దంకి పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తీసుకోవలసిన చర్యల గురించి, భక్తులకు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఆలయాల వద్ద తీసుకోవలసిన భద్రతాపరమైన చర్యల గురించి పోలీసు అధికారులకు పలు సూచనలు చేసినారు. ముందుగా అద్దంకి పట్టణ పోలీస్ స్టేషన్ లో ప్రభ కమిటీల సభ్యులతో పీస్ మీటింగ్ నిర్వహించారు. ప్రస్తుతం ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున దానికి లోబడి కార్యక్రమాలు నిర్వహించు కోవాలన్నారు.ఇతరులను కించపరిచే విధంగా, రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయరాదన్నారు. రాజకీయ పార్టీల జెండాలు, గుర్తులు ప్రదర్శించరాదన్నారు. అసభ్యకరమైన నృత్య ప్రదర్శనలు నిర్వహించరాదన్నారు. ఎన్నికల నియమావళిని ఎవరైనా ఉల్లంఘించిన, శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా వ్యవహరించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం అద్దంకి భవాని సెంటర్, సింగరకొండ వద్ద ఏర్పాటు చేసిన ట్రాఫిక్ డైవర్షన్లు, పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రణాళిక బద్ధంగా తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు.దేవాలయ ప్రాంగణ పరిసరాలు, ప్రవేశ మార్గములు, క్యూలైన్లు, ప్రభలు ఉంచే ప్రదేశాలు,ఎగ్జిబిషన్ జరిగే స్థలాలను పరిశీలించారు. సుమారు రెండు లక్షల మంది భక్తులు తిరునాళ్ళకు వచ్చే అవకాశం ఉన్నది కనుక దానికి అనుగుణంగా భక్తులకు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఆలయాల వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు. తిరునాళ్ళ బందోబస్తు విధులు నిర్వహించడానికి సుమారు 750 మంది పోలీసు అధికారులు, సిబ్బందిని నియమించడం జరిగింద న్నారు. దేవాదాయ, రెవిన్యూ శాఖల అధికా రులను సమన్వయం చేసుకుంటూ ప్రశాంత వాతావ రణంలో తిరునాళ్ళ జరిగే విధంగా బందోబస్తు ఏర్పా టు చేసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. సింగరకొండకి వచ్చు వాహనాలకు పార్కింగ్ నిబంధన లు ఈ విధముగా ఉన్నాయి. నరసరావుపేట వైపు నుం డి వచ్చు వారు సింగరకొండ చెరువు వద్ద ఉన్న ఆర్చి ప్రక్కన గల పోలీస్ వారు ఏర్పాటు చేసిన పార్కింగ్ నందు తమ వాహనాలను పార్కింగ్ చేసుకోవలెను. ఒంగోలు, దర్శి, జె.పంగు లూరు, అద్దంకి వైపు నుండి వచ్చు వాహనాలు 99 అడుగుల ఆంజనేయస్వామి విగ్రహాని కి ఎదురుగా ఉన్న పార్కింగ్ లో నామ్ రోడ్డు కి ఎడమ వైపున గల పోలీస్ వారు ఏర్పాటు చేసిన పార్కింగ్ నందు తమ వాహనాలను పార్కింగ్ చేసుకోవలెను.

## యువత భగత్ సింగ్ అడుగుజాడల్లో నడవాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: నేటి యువత చెడు మార్గాలలో ప్రయాణించకుండా చెడు వ్యసనాలకి బానిస కాకుండా స్వతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ అడుగుజాడల్లో నడవాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కేవీ పిచ్చయ్య కోరారు. ఈ సందర్భంగా భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా ముండ్లమూరు మండలంలోని ఉల్లగల్లు గ్రామంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా స్వతంత్రం కోసం పోరాడి అతి చిన్న వయసులోనే బ్రిటిష్ వారి చేతుల్లో 20 సంవత్సరాల వయసులోనే ఉరికంభం ఎక్కారని. ఆయన స్ఫూర్తితో నేటి యువత ఉద్యోగాల కోసం ప్రభుత్వ సంస్థలను కాపాడటం కోసం పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు కళ్యాణ్, షేక్ బాషా, నన్ను మోహిత్, హమీద్, నాగూర్ అమీన్ బాషా, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### కనిగిరిలో ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు



కనిగిరి, మేజర్‌న్యూస్: స్వాతంత్ర్య సమర యోధులు, విప్లవ వీరులు షహీద్, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌ల 93వ వర్ధంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ కనిగిరి నియోజవర్గ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య భవనంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల మెడికల్ ఆఫీసర్ అబ్దుల్ కలాం, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.బాబు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం తునప్రాయంగా అర్పించిన త్యాగధనులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌లు అన్నారు. అమరుల త్యాగాల స్ఫూర్తితో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ సంఘం యువజన విద్యార్థి సమస్యలపై నిరంతరం పోరాడుతునే సేవ కార్యక్రమాలు, వివిధ రకాల నోటిఫికేషన్ విడుదల అయిన సందర్భంలో అవగాహన సదస్సులు, మోడల్ పరీక్షలు నిర్వహింస్తున్నామన్నారు. అమరుల స్ఫూర్తితో కనిగిరి ప్రాంతంలో డయాలసిస్ పేషెంట్లుకు రక్తం సరిపోక అనేక ఇబ్బందులు పడుతున్న సందర్భంగా కనిగిరిలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ రక్తదాన శిబిరానికి యువకులు స్వచ్ఛందంగా వచ్చి రక్త దానం చేసిన వారిని అభినందించారు.

## మండలంలో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని యరజర్ల, కొణిజేడు, పొందూరు, ఎం.నిడమనూరు, మర్లపాడు, కందులూరు, వల్లూరు, సూరారెడ్డిపాలెం, తూర్పు నాయుడు పాలెం గ్రామాలలో శనివారం సింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగనాథ్, టంగుటూరు ఎస్సై ఏ.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా గ్రామాలలో ఎలాంటి సంఘవిద్రోహశక్తుల అరాచకాలు జరగకుండా, పోలింగ్ రోజున అవాంఛనీయ సంఘట నను జరగకుం డా పోలింగ్ ప్రశాంతంగా జరుగుతూ కొరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని ఎస్సై నాగేశ్వ రరావు తెలిపారు. గ్రామాలలో రాజకీయ కక్షలు లేకుండా ప్రతి ఒక్కరు ఎన్నికలు జరిగేంత వరకు గ్రామాలలో ఎన్ని కల నిబంధనలు అనుసరించి నడుచుకోవాలని మండల ప్రజల కు ఎస్సై నాగేశ్వర విజ్ఞప్తి చేశారు. మండలంలోని ప్రజలు పోలీస్ సిబ్బందికి సహకరించి మండలంలో ఎన్ని కలు ప్రశాంతంగా జరిగే లాగా శాంతి భద్రతలకు లోబడి మండల ప్రజలు నడుచుకోవాలని ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు.

# అట్టడుగు వర్గాల ఆర్థిక అభివృద్ధి జగనన్న లక్ష్యం: జంకె





మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్ : ఇచ్చిన మాట తప్పితే ఓటు అడగనని, మీ కుటుంబంలో సంక్షేమ లబ్ధి పొందితేనే వైఎస్ఆర్సిపికి ఓటు వేయమని ధైర్యంగా, నిజాయితీగా ప్రజలను ఓట్లు అడుగుతున్నా ఏకైక నేత సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని ఏపీఐఐసి చైర్మన్, ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి అన్నారు. శనివారం మార్కాపురం మండలంలోని శివరాంపురం గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. మేనిఫెస్టోలో 99 శాతం హామీల పూర్తి చేసి 20 ఏళ్లలో ఏ గ్రామంలో జరిగిన అభివృద్ధిని చేసి సచివాలయాలు, ఆర్బికేలు, వైయస్సార్ హెల్త్ క్లినిక్లు వంటివి కాకుండా కోట్లాది రూపాయలను సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికి చేర్చిన సంక్షేమ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా మేనిఫెస్టోను ఒక పవిత్ర గ్రంథంగా భావించి 58 నెలల కాలంలో కోట్లాది రూపాయలు ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు ద్వారా నేరుగా అందించిన వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు ఉండగా నిలవాలని ఆయన కోరారు. రేపు జరగబోయే ఎలక్షన్స్‌లో ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు వారికి, పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తుల్ని కోరారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య, ఎంపీపీ బండి లక్ష్మీదేవి కృష్ణారెడ్డి, వైయస్సార్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగవ రోజుకు చేరిన భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో వేంచేసి యున్న శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వర స్వామి వారి బ్రహ్మోత్స వాలు శనివారం నాటికి నాలుగవ రోజుకు చేరాయి.ఉదయం స్వామివారికి బింది. తీర్థం,అభిషేకం, నిత్య హెూమం,బలిహరణ కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి గం 6 లకు తిరుమల తిరుపతి దేవస్థానములు సమర్పణలో శ్రీ మల్లేశ్వర భజన భక్త సమాజం ఆర్గనైజర్ కౌతరపు గోపాలకృష్ణయ్య ఆధ్వర్యంలో భజన కాలక్షేపం నిర్వహించారు. అనంతరంశ్రీ శ్రీనివాస మహిళ(భజన) సమాజం ఆర్గనైజర్ కుక్కల రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో భజన కాలక్షేపం నిర్వహించారు.రాత్రి గం 9 లకు జగజ్యోతి,గం 10 లకు ఎదురుకోల కార్యక్రమాలు నిర్వహించారు.గం11లకు స్వామివారి కల్యాణ మహెూత్సవం నిర్వహించారు. స్వామి వారి కల్యాణంలో కౌతరపు పిచ్చియ్య శాస్త్రి- విజయలక్ష్మి దంపతులు పూజలు నిర్వహించారు. యాగ్నికులు కౌతా సత్య వెంకట నాగరా జేష్ పూజలు జరిపించారు. అనంతరం కళ్యాణ మల్లేశ్వరుని గ్రామోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమాలను కార్యనిర్వహణ అధికారి,దేవాలయ శాశ్విత ధర్మకర్తలు,అదేపల్లి-భట్టిప్రోలు పద్మశాలియ బహుత్తమ సంఘం సభ్యులు పర్యవేక్షించారు.

## కాంగ్రెస్ బ్యాంక్ ఖాతాలను స్తంభింప చేయడం బిజెపికి తగదు



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి ఆటంకం కలిగిస్తూ కాం గ్రెస్ బ్యాంకు ఖాతాలను బీజేపీ నేతృత్వంలోని కేంద్రం స్తంభింపజేస్తోందని ఇది భారత ప్రజా స్వామ్యాన్ని దెబ్బతీసే ప్రధాని మోదీ, అమిత్ షాల 'నేరపూరిత చర్య' అని ఏపిసిసి సభ్యులు ఎర్రగొండపాలెం కాంగ్రెస్ పార్టీ నియో జకవర్గ ఇన్చార్జి మెడబలిమి వెంకటేశ్వరరావు విమర్శిం చారు. శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ రాజ్యాంగ వ్యవస్థలన్నింటిని 10 సంవత్సరాల బిజెపి పాలనలో ధ్వంసం అయ్యాయని ప్రజాస్వామ్య బద్ధంగా కాంగ్రెస్‌ని ఎదుర్కోలేకనే బిజెపి, మోడీ కు యుక్తులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. పారిశ్రామి కవేత్తల్ని, కాంట్రా క్టర్లను సిబిఐ, ఈడి ఇన్కమ్ టాక్స్ రైడ్లు చేయించి భయ భ్రాంతుల్ని చేసి ఎలక్ట్రికల్ బాండ్స్ ముసుగులో వేల కోట్లను దండు కున్నది బిజెపి మోడీనేనని ఆరోపించారు రానున్న ఎన్నికల్లో మోడీ, బిజెపి ఓడిపోతుం దనే భయంతోటి ఇలాంటి చౌక బారు చర్యలకు పాల్పడుతుంది రానున్న ఎన్నికల్లో బిజెపి కూటమికి 150 సీట్లు కూడా రావని రాహుల్ గాంధీ నేతృ త్వంలో దేశంలో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పడటం తథ్యమని పేర్కొన్నారు.

## బ్యాంకు ఖాతాను స్థంభింప చేయటం దారుణం: కొండా రెడ్డి



దర్శి, మేజర్‌న్యూస్: జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రధాన బ్యాంకు ఖాతాను ఫ్రిజ్ చేయడం బాధాకరమైన విషయమని, ఈ దేశంలో ప్రజాస్వా మ్యం ఉందా అని అనుమానం కలుగుతుం దని దర్శి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పుట్లూరి కొండా రెడ్డి అన్నారు. నరేంద్ర మోడీ పరిపాలన చూస్తుంటే అనుమానాలు వస్తున్నా యి. ఎలక్షన్ రెండు నెలలు ఉండగా జాతీయ పార్టీల కాంగ్రెస్ పార్టీ ప్రధాన బ్యాంకు ఖాతాను ఫ్రిజ్ చేయడం మోడీ చేతకానితనం, ఈ దేశంలో ఎలక్షన్ కి ప్రతి పార్టీకి ఒక బ్యాంకు ఖాతా ఉంటుంది ఖర్చులకి ఎంతో కొంత ఖర్చు ఉంటుంది. కాంగ్రెస్ పార్టీని ఇబ్బంది పెట్టాలని నరేంద్ర మోడీ ఈడిని పంపించి బ్యాంకు ఖాతాను ఫ్రిజ్ చేయడమనేది చేతకానితనం ఎలక్షన్ కమిషన్ నాకు విన్నపంచెసిన కూడా సమాధానం లేకపోవ డం దురదృష్టకరము. ఈ రాష్ట్రంలో దేశంలో నరేంద్ర మోడీకి దమ్ము ధైర్యం ఉంటే ప్రజాస్వా మ్యం ఉంది అనేటువంటి ఆలోచన ఉంటే న్యా యంగా ఎలక్షన్ కెళ్ళి ప్రజల చేత ఎన్నుకోబడాల తప్ప మతాలతో, కులాలతో, దేవుళ్ళు పేర్లు చెప్పుకొని ప్రధాని కావడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. మీకు దమ్ముంటే ప్రజల పక్షాన న్యాయంగా ఎలక్షన్లు జరిపించి మీరు గెలవాలని కూడా కాంగ్రెస్ పార్టీ తరపున రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దర్శి నియోజకవర్గ ఇన్చార్జి కొండా రెడ్డి డిమాండ్ చేశారు.

## ఎన్నికల నియమావళిపై ప్రజలకు అవగాహన

- సీఐ ఆవుల వెంకటేశ్వర్లు



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా మండలంలోని కోల భీముని పాడు, కొత్తపల్లి, ఎల్‌బిఎస్ నగర్ గ్రామాలలో మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆవుల వెంకటేశ్వర్లు, రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు నాయక్, ప్రజలకు అవ గాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ ఆవుల వెంకటేశ్వర్లు గ్రామంలోని ప్రజలతో మాట్లాడుతూ త్వరలో జరగ నున్న సార్వత్రిక ఎన్నికలలో గ్రామంలో ఎటువంటి గొడవలు తగాదాలు లేకుండా ఎవరి ఓటు హక్కును వారు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎటువంటి తగాదాలు, సమస్యలు తలెత్తిన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా బెట్టింగులకు పాల్పడితే వారికి జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో కలసి మెలసి ఎన్నికలు సజావుగా జరుపుకోవాలని సూచించారు. రూరల్ ఎస్సై వెంకటేశ్వర్ నాయక్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## బాలా త్రిపుర సుందరి దేవికి విశేష పూజలు





త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలో స్వయంభూగా వెలసిన బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారి ఆలయంలో పండుగ రోజుల్లోనే కాదు నెలలోని ప్రతి శుక్రవారం, ఆదివారం భక్తులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చి భక్తి శ్రద్ధలతో ప్రదక్షిణలు చేసి ఆలయంలోని అమ్మవారి శ్రీ చక్రపీఠం వద్ద ఆలయ ప్రధాన అర్చకులు పాలంక ప్రసాద్ శర్మ వేదమంత్రాలతో భక్తులతో ప్రత్యేక కుంకుమార్చన పూజలు నిర్వహించారు. కొందరు మహిళా భక్తులు అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి ఆలయానికి దక్షిణ భాగంలో గల అమ్మవారి విగ్రహం పాదాల ముందు భక్తిశ్రద్ధలతో రూపాయి నాణేలను కింద పడకుండా నిలబెట్టారు. ఎవరైతే అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి కోరిన కోరికలు తీరాలని రూపాయి నాణేలను అమ్మవారి పాదాల ముందు నిల్పో పెడతారో వారి కోరికలు నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం ఈ క్రమంలోనే శుక్రవారం పలనాడు జిల్లాకు చెందిన నరసరావుపేట మహిళలు కొందరు రూపాయి నాణేలను కింద పడకుండా నిలబెట్టారు. అనంతరం అమ్మవారి ఆలయంలోని శ్రీ చక్రపీఠం వద్ద ప్రత్యేక కుంకుమార్చన చేసి గర్భగుడిలోని అమ్మవారికి కర్పూర నీరాజనాలతో పూజలు చేసి దర్శించుకున్నారు భక్తులకు పాలంక ప్రసాద్ శర్మ తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. శనివారం శని త్రయోదశి కావడంతో అమ్మవారి ఆలయానికి ముందుగానే భక్తులు చేరుకొని ఆలయంలో నిద్ర చేసి పూజలు చేసి దర్శించుకుని వెళ్తుంటారు. ఇప్పటికైనా నూతన పాలకమండలి అధ్యక్షులు సభ్యులు ఆలయానికి వచ్చే భక్తులకు అవసరమైన సౌకర్యం కల్పించాలని కోరుకుంటున్నాను.

# అట్టహాసంగా ప్రారంభమైన సింగరకొండ వార్షిక తిరునాళ్లు







అద్దంకి, మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి లక్ష్మీ నరసింహ స్వామి వారి 69వ వార్షిక తిరుణాళ్ల ఉత్సవాలు శనివారం అంగరంగం వైభవంగా ప్రారంభమయ్యాయి. స్వామివార్లకు ప్రీతిపాత్రమైన వారం శనివారం నాడు ఉత్సవాలు ప్రారంభం కావడం విశేషం. ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో జీవ ధ్వజస్తంభ ప్రధాన దాత మేదరమెట్ల శంకరా రెడ్డి కుటుంబ సభ్యులు ఉష్ణ పతాకాన్ని ఆవిష్కరించడంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ముందుగా ఆలయ ప్రదక్షణ, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచన, అఖండదీపారాధన, మండపారాధన జరిపించారు. ఆలయ సహాయ కమిషనర్ సుభద్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవాలలో వేద పండితులు వంగల హరిశంకరావధాని మంత్రోచ్చారణల మధ్య అర్చకులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ధ్వజస్తంభం వద్ద ఉష్ణ పతాక పూజా కార్యక్రమాలు అనంతరం పతాకావిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంధి రెడ్డి శ్రీనివాసరావు, సంధి రెడ్డి రమేష్, సమీప గ్రామాల నుంచి భారీగా స్వామి వారి భక్తులు పాల్గొన్నారు. అనంతరం అర్చకులకు ప్రధాన దాత మేదరమెట్ల శంకరా రెడ్డి కుటుంబ సభ్యులు నూతన వస్త్రాలను బహుకరించారు. కొండపైనున్న లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం లో గరుడ పతాకావిష్కరణ కార్యక్రమంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ముందుగా ఆలయ ప్రాంగణంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. గణపతి పూజ, పుణ్యాహవాచన అనంతరం ఆలయ పైభాగాన పతాకావిష్కరణ నిర్వహించారు. ఆలయ ఈ వో ఎస్ కోటిరెడ్డి, పాలకమండలి చైర్మన్ నర్రావుల ఏడుకొండలు నేతృత్వం వహించగా అర్చకులు భాగవతుల నరసింహచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు.

## బిడ్డల భవిష్యత్తు తెదేపాతోనే

### - ఎమ్మెల్యే స్వామి



పొన్నలూరు, మేజర్‌న్యూస్: రాబోయే తరాల బిడ్డల భవిష్యత్తు ఒక తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని కొండపి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మండలంలోని బోగనంపాడు గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు పొన్నగంటి రమణయ్య, మాజీ సర్పంచ్ భర్త ముళ్ళమూరి వెంకట్రావు శుక్రవారం ఎమ్మెల్యే స్వామి, దామచర్ల పూర్ణచంద్రరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి సంక్షేమం నేటి వైసిపి ప్రభుత్వంలో జరగటంలేదన్నారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్ళయన్నారు. రైతులకు ఎన్నో సంక్షేమ పథకాల అమలు చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని 2024లో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 20 వేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు తానికొండ మహేంద్ర, స్థానిక నాయకులు డబ్బుకొట్టు వెంకటేశ్వర్లు, పొన్నగంటి సుబ్బారావుతోపాటు యువ నాయకులు ముళ్ళమురి నితీష్ చౌదరి పాల్గొన్నారు.

## నేడు టీడీపీ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పరిచయ కార్యక్రమం



కందుకూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశంపార్టీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఈనెల 24వతేది ఆదివారం కందుకూరులో పర్యటించనున్నారు. కందుకూరు తెలుగుదేశం-జనసేన-బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి పలు కార్యక్రమాలకు హాజరుకానున్నారు. సాయంత్రం సాయంత్రం 4 గంటలకు పెద్దబజారులో గల శ్రీ సీతారామ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆర్యవైశ్య సోదరులతో ఆత్మీయ సమావేశం సాయంత్రం 5 గంటలకు పామూరురోడ్డులోని ఎస్‌విఎస్ కళ్యాణ మండపంలో, నియోజకవర్గ పార్టీ శ్రేణులతో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పరిచయ కార్యక్రమం జరుగుతుందని టిడిపి కార్యాలయం తెలిపింది. ఈకార్యక్రమానికి కందుకూరు నియోజకవర్గంలోని తెలుగుదేశం-బిజెపి-జనసేన పార్టీలకు చెందిన మండల, పట్టణ, గ్రామ, వార్డు పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, వివిధ కమిటీలలో సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని కోరారు.

# వైకాపాకు భారీగా రాజీనామాలు

### మహీధర్‌రెడ్డి వలన నష్టపోయాం బుర్రాకు మద్దతు ఇవ్వమని రాజీనామాలు

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గం లో వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు తమ పార్టీ కి రాజీనామా చేస్తున్నట్లు ఒక పత్రికా ప్రకటన లో తెలిపారు. తాము అందరం వైకాపా పెట్టినప్పటి నుంచి పార్టీ కోసం కష్టపడి పనిచేసి,పార్టీనీ బలపరచినాము అని, గతంలో జరిగిన అన్ని ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం పనిచేశాము అని,ప్రతి ఎన్నికలో అత్యధిక మెజారిటీ పార్టీకి కట్టబెట్టి, పార్టీకి ఏంతో సేవ చేశామని కాని ఎమ్మెల్యే వలన తమకు అన్యాయం జరిగిందని వారు ప్రకటనలో తెలిపారు. ఇక్కడ జరుగుతున్న పరిణామాలపై అధిష్టానానికి తెలిపినపట్టించు కోలేదన్నారు. ఇప్పుడు స్థానిక ఎమ్మెల్యే కి కాకుండావేరే వ్యక్తికి టికెట్ ప్రకటించినా, ప్రకటించి పాతిక రోజులు అవుతున్నా క్యాండిడేట్ సీనియర్ నాయకులను కలవకుండా నేను మహీధర రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన చెప్పినట్లే నడుచుకొంటానని చెబుతున్న వైకాపా అభ్యర్థి బుర్రాకు మద్దతు ఇవ్వలేమని తెలిపారు. మహిధర్ రెడ్డి, బూర్రా ల గత చరిత్ర తెలిసి మళ్ళీ సపోర్ట్ చెయ్యలేము అని, కనుక వైఎస్ఆర్సీపీ అసమ్మతి వర్గం నాయకులం అందరము కలసి ఒక నిర్ణయం తీసుకొని పార్టీకి రాజీనామాలుచేయడం జరిగింది అనిపే ర్కొన్నారు. రాజీనామాలు చేసిన వారిలో సూరం చిరంజీవి రెడ్డి, సుంకర చేంచురామిరెడ్డి , పులిచర్ల వెంకటసుబ్బారెడ్డి , అడపా వెంకట్రావు. కందుకూరుకు చెందిన తానికొండ రాజా, మోపాడు తోకల సుబ్బారావు, వెంకటేశ్వర్లు, భీమవరం కూనం శ్రీనివాసుల రెడ్డి, బడ్డిపూడి గ్రామానికి చెందిన కూనం బ్రహ్మారెడ్డి , కూనం పెద్ద రాఘవరెడ్డి ,చేజర్ల సందీప్ రెడ్డి, కూనం తిరుపతి రెడ్డి, తాటి తోటి సుధాకర్,బల్లికూర కోటేశ్వరరావు, మెండా సింగయ్య, జడా మధు , అద్దంకి మనోహర్, తాటిపర్తి ప్రసాద్,తాటి పర్తి వజ్రయ్య, గుడ్లూరు కు చెందిన పుల్లా రెడ్డి ,వెంకటేశ్వర రెడ్డీ, కొర్చపాటి శ్రీనివాసుల రెడ్డి గుల్లపాలెం, జేమ్స్ గుల్లపాలేం,బాలయ్య గుళ్లపా లెం, అరవిoద్ శాఖవరం, రఘు ఓగూరు, ఉలవ పాడు ఎక్స్ మండల కోప్షన్ మెంబర్ బాబు,చింతం తిరుపతి రెడ్డి ,బొడ్డు ప్రసాద్, రఫీ ,పులిమి గోపాలరెడ్డి,లింగసముద్రం మాజీ ఎంపిపి పూరి మిట్ల బాలకోటయ్య ,మాచవరం కి చెందిన సూరం శివకోటి రెడ్డి ,మనుబోతు వెంకట సుబ్బారెడ్డి ,చొప్పర మాధవ,బక్కమం తుల వీర రాఘవయ్య,కొత్తపల్లి రమణా రెడ్డి, యలమలమంద సుబ్బారావు, జీ సూరము కోదండ రెడ్డి, సుబ్బా రెడ్డి, మదన గోపలపురానికి చెందిన ఐపిరెడ్డి, పులిచర్ల పిచ్చిరెడ్డి ,రవి, కొండయ్య,కిరణ్ , నర్సారెడ్డి తదితరులు ఉన్నారు.

## అనుమతి లేకుండా సభలు ఏర్పాటు చేయకుడదు: సబ్‌కలెక్టర్ విద్యాధరి



కందుకూరు, మేజర్‌న్యూస్: సాధారణ ఎన్నికలలో భాగముగా ప్రస్తుతము ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కందుకూరు నియోజకవర్గం నందు గల కళ్యాణం మండపముల నందు ఉత్తర్వులు లేకుండా ఎలాంటి రాజకీయ పార్టీలు సమావేశములు నిర్వహించకుడదని సబ్‌కలెక్టర్ విద్యాధరి పేర్కొన్నారు. ఆ మేరకు సదరు కళ్యాణ మండపముల యజమానులను ఆదేశించడం జరిగిందన్నారు. మద్యం దుకాణల నందు ఎవ్వరికి కూడాను బల్క్ ఆర్డర్ లో మద్యం సరఫరా చేయరాదని సదరు మద్యం దుకాణల యాజమానలకు ఆదేశములు ఇచ్చారు. పట్టణంలోని లోని పాన్ బ్రోకర్ దుకాణల నందు పెద్ద మొత్తము లో బంగారును కుదవ పెట్టుకొని నగదు ఇవ్వవద్దని ఆదేశములు జారీ చేయడం జరిగినది.

## దళితులపై పెట్టిన కౌంటర్ కేసు ఎత్తివేయాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : దళితులపై పెట్టిన కౌంటర్ కేసు ఎత్తివేయాలని కెవిపిఎస్ జిల్లా కమిటీ డిమాండ్ డిమాండ్ చేశారు. ఒంగోలులోని కెవిపిఎస్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రఘురామ్ మాట్లాడారు. త్రిపురాంతకం మండలంలోని ఎండూరు వారి పాలెం గ్రామంలో దళితుడైన త్రిపురాం జనేయులుపై బుధవారం అదే గ్రామ పెత్తందారులు బాసి బోయిన పేరయ్య తోట గోవర్ధన్ దాడి చేయడంతో ఆ రోజు నుండి ఎర్రగొండపాలెం ప్రభుత్వ వైద్యశాలలో వైద్యం పొందుతున్నాడు. దాడి చేసినటువంటి వారి మీద కేసు నమోదు చేయాలని త్రిపురాంజనే యులు కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లిన వెంటనే కేసు నమోదు జరగలేదు. దాడి జరిగి రెండు రోజులైనా పోలీసులు రాజకీయ నాయకుల ప్రలోభాలకు తలొగ్గి కేసు నమోదు చేయక పోవడంతో దాడికి గురైన త్రిపురాంజనేయులును పరామర్శించిన కెవిపిఎస్, సిపిఐ, ప్రజా సంఘాలు కలిసి త్రిపురాంజనేయులు మీద దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేయడంతో గురువారం దళితుడైన త్రిపురాంజనేయులుపై దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి,తిరిగి ప్రతి చర్యగా కౌంటర్ కేసు దళితుడైన త్రిపురాంజనేయులుపై నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రఘురామ్, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు అట్లూరి రాఘవులు, జిల్లా ఉపాధ్యక్షులు వి.మోజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాగుంట రాఘవరెడ్డికి పూర్తిస్థాయిలో సహకరిస్తాం



మార్కాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్

మాగుంట రాఘవరెడ్డిని స్వాగతించిన జనసేన నాయకులు

మార్కాపురం, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ కార్యాలయం నందు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి తనయుడు మాగుంట రాఘవరెడ్డి జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్‌తో సమావేశం జరిగింది. జనసేన పార్టీ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మాగుంట రాఘవరెడ్డిని ఘనంగా సన్మానించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీ తరుపున మార్కాపురం నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో సహకారాలు అందిస్తామని రాఘవరెడ్డికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాగుంట రాఘవరెడ్డి మాట్లాడుతూ నన్ను ఇంత ఘనంగా ఆహ్వానించిన మార్కాపురం జనసేన పార్టీ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్, నాయకులు కార్యకర్తలు అభిమానులకు కృతజ్ఞతలు తెలుపుతూ గతంలో మా తండ్రిని ఎలా ఆదరించారు అదేవిధంగా ఈ ఎన్నికలలో నన్ను కూడా ఆదరించాలని పరిష్కారానికి నేను ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించేందుకు నా శాశక్తుల కృషి చేస్తానన్నారు. జనసేన పార్టీ జిల్లా కార్య దర్శులు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

## కనిగిరిలో టిడిపి గెలుపుకు సహకరించాలి:డాక్టర్ ఉగ్ర



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్ : హనుమంతుని పాడు మేజర్ న్యూస్ కనిగిరి నుండి విజయవాడకు వలస వెళ్లి స్థిరపడిన హనుమంతునిపాడు మండలం మహమ్మదాపురం గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి కూరాకు వెంకట్, మహమ్మదాపురం గ్రామ నాయకులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపునకు తమ వంతు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమంతుని పాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, గాయం రామిరెడ్డి, దొడ్డ బాలకృష్ణారెడ్డి, కొండపు రెడ్డి, నాగిరెడ్డి, తదితర తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## మళ్లీ జగనన్నను సిఎంని చేసుకుందాం : మంత్రి సురేష్



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామని, వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని మంత్రి కొండేపి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ బాబు ఓటర్లకు విజ్ఞప్తిచేశారు. శనివారం సాయంత్రం మండల కేంద్రమైన జరుగుమల్లిలో పల్లెలలో పల్లె పల్లె సురేష్ అన్న ప్రోగ్రాం కార్యక్రమం ఆ గ్రామ యువనేత మండల ఉపాధ్యక్షులు దుంప అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మధోన్ మనోహర్ స్థానిక సర్పంచ్ కే పున్నారావు జిల్లా ప్రచార కమిటీ కె ప్రశాంత్ రెడ్డి, హనుమాన్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎం జయరాం రెడ్డి, చిరుకురపాడు గ్రామ వైసిపి యువ నాయకుడు పాలడుగు జగదీష్, పి. నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## గర్భాశయం నుండి 3.5 కేజీల కణితి తొలగింపు



పొదిలి, మేజర్‌న్యూస్: గర్భాశయం నుండి 3.5 కేజీల కణితిని తొలగించినట్లు స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ యస్.వి. గీతికా రెడ్డి తెలిపారు. శనివారం దర్శి మండలం వెంకటాయపాలెంకు చెందిన వెంకటమ్మ అనే 38సం మధ్య వయసు స్త్రీకి గర్భాశయంలో ఉన్న కానీ తిని అరుదైన శస్త్ర చికిత్సను ఉడుముల హాస్పటిల్ డాక్టర్ గీతిక రెడ్డి ఆధ్వర్యంలో వైద్య బృందం నిర్వహించారు. ఇటువంటి శస్త్ర చికిత్సకు అవసరమైన పూర్తిస్థాయి మత్తు వైద్య నిపుణులు కూడా తమ ఆసుపత్రిలో అందుబాటులో ఉంచడం జరిగిందని ఈ వైద్యశాలలో మెరుగైన వైద్యం పొందేందుకు చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల వారికి ఎంత ఉపయోగపడుతుందని డాక్టర్ గీతికా రెడ్డి తెలిపారు.

## ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు:సిఐ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేములపాడు బస్టాండ్ సెంటర్‌లో శనివారం సాయంత్రం పంచాయతీలోని ముఖ్య నాయకులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐ డి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లో ఎలక్షన్ నిబంధనలను ఉల్లంఘించి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మే 13వ తేదీ ఎన్నికలు పూర్తి అయ్యేంత వరకు గ్రామాల్లో గొడవలు తగాదాలు లేకుండా ఉండాలని ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పులి శివ నాగరాజు, పోలీసు సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.

## కత్తి పద్మారావును కలిసిన రాయపాటి జగదీష్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : దళిత మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కత్తి పద్మారావును విద్యార్థి యువజన సంఘాల ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి రాయపాటి జగదీష్ కలిశారు. ఆదివారం పొన్నూరులో డాక్టర్ కత్తి పద్మారావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం పలు విషయాలు మాట్లాడారు. ఏపికి ప్రత్యేక హోదా, అంబేద్కర్ జాతీయ సహకార బ్యాంక్ లక్ష్యంగా ఒంగోలు పార్లమెంటు బరిలో పోటీ చేస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కత్తి పద్మారావు మాట్లాడుతూ పల్లెల్లో గ్రామాలలో ఓట్లు కోసం తిరిగేటప్పుడు ప్రతి ఒక్కరిని కలవాలని, వాళ్లు ఒక్కరు ఇద్దరు నలుగురు గొప్ప జనాంగంగా నీ వెంట నడుస్తారని సూచించారు. అధైర్యపడకుండా ముందుకు సాను, నీ లక్ష్యాన్ని చేరుకుంటామని సూచించినట్లు జగదీష్‌కు తెలిపారు.

## ఘనంగా డియస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వార్షికోత్సవ వేడుకలు




ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని డియస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నందు 40వ వార్షికోత్సవ వేడుకలు ప్రిన్సిపల్ డాక్టర్. డి. కల్యాణి అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు విచ్చేశారు.

విద్యార్థినులు మానసిక ఒత్తిడికి గురికావద్దు అని, సాంఘిక మాధ్యమంలో ప్రచారాలను నమ్మి వాటికీ ప్రభావితం అవ్వకుండా మంచి లక్ష్యాలను ఏర్పరచుకొని ఉన్నతమైన స్థానానికి ఎదగాలని రిజిస్టర్ ఆకాంక్షించారు. వివిధ ప్రజ్ఞాపాటవ పోటీ విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. జవహర్ నాలెడ్జ్ కేంద్రం ద్వారా శిక్షణ పొందిన విద్యార్థులకు ప్రొఫెసర్ డాక్టర్. బి.హరిబాబు చేతులు మీదగా విద్యార్థినులందరికి సర్టిఫికెట్ అందజేశారు. ఆటల, పోటీలో గెలుపొందిన విద్యార్థులు కూడా బహుమతులు అందజేశారు. విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ఈ కార్యక్రమంలో నాక్ కోఆర్డినేటర్ పి. కుసుమకుమారి, అడిషనల్ నాక్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి, స్టూడెంట్ యూనియన్ కమిటీ వీఎస్ విద్యులత అధ్యక్షతన వహించారు. జోహార్ నాగేశ్ సర్టిఫికెట్ జవహర్ నాలెడ్జ్ సెంటర్ సర్టిఫికెట్స్ ప్రధానోత్సవంలో అత్యున్నత నైపుణ్యాలు సాధించిన విద్యార్థులకు రిజిస్టర్ డాక్టర్ బి.హరిబాబు చేతులకు మీదగా బహుమతులతో వాళ్లని ప్రత్యేకంగా అభినందించారు.

## వివేకానంద కాలనీలో కల్పనా రెడ్డి ఎన్నికల ప్రచారం



గిద్దలూరు, మేజర్‌న్యూస్ : గిద్దలూరు టౌన్‌లోని వివేకానంద కాలనీలో కేపీ నాగార్జున రెడ్డి సతీమణి కల్పన రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఓటు, ఎంపీ ఓటు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి, గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, గిద్దలూరు నగర పంచాయతీ వైస్ చైర్మన్ ఖాతా దీపిక రెడ్డి, సర్పంచులు పాల్గొన్నారు.

## సజీవ పాత్రల తేజోమూర్తి అక్కినేని నాగేశ్వరరావు : పొన్నూరు శ్రీనివాసులు




ఒంగోలు, మేజర్‌న్యూస్: సజీవ పాత్రల తేజోమూర్తి నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరావు అని ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాఖ్యాత పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. అక్కినేని కళాపరిషత్ వ్యవస్థాపకులు కల్లగుంట వెంకటేశ్వర్లు 10వ వర్ధంతి సందర్భంగా సివిఎన్ రీడింగ్ రూమ్‌లో ఘంటసాల, అక్కినేని గీతాలతో సంగీత విభావరి నిర్వహించారు. అక్కినేని మాత్రమే నటించగల పాత్రలకు జీవం పోసి తెలుగు చలనచిత్ర సీమకు అంతర్జాతీయ ఖ్యాతిని తీసుకొచ్చారని, దేవదాసు, మహాకవి కాళిదాసు, తెనాలి రామకృష్ణ, ప్రేమాభిషేకం, ప్రేమనగర్, మూగమనసులు, సువర్ణసుందరి, జయభేరి లాంటి చిత్రాలలో నటించి తెలుగు ప్రేక్షకుల హృదయాలలో అందాల నటుడిగా చిరస్థాయిగా అక్కినేని నిలిచిపోయారని పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. అక్కినేని కళాపరిషత్ అధ్యక్షులు కళ్లగుంట కృష్ణయ్య మాట్లాడుతూ అక్కినేని మీద ఉన్న అభిమానంతో కళాపరిషత్ స్థాపించి ఎన్నో సంగీత విభావరులు ఏర్పాటు చేయడమే కాకుండా సినీ రంగంలో ప్రముఖులైన కళాతపస్వి కె.విశ్వనాథ తీసుకొచ్చి సన్మానించామని గౌరవించామన్నారు. దీనిలో భాగంగా కొత్త కూరగాయల మార్కెట్ వద్ద శాసనసభ్యులు బాలినేని సహకారంతో అక్కినేని నాగేశ్వరరావు విగ్రహాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. అనంతరం జరిగిన సంగీత విభావరిలో చిన్న ఘంటసాల బాలరాజు, కళ్లగుంట కృష్ణయ్య, విజయ్, పూర్ణిమ, రాజకుమారి, మారుతిపాడిన పాటలు అలరించాయి. కీబోర్డుపై ఇర్మియా, తబలపై శివ, జాజ్ పై మోహన్ రావు, రిథం పాడ్ పై సురేష్ వాద్య సహకారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ సిహెచ్ లక్ష్మీనారాయణ, ఆలూరి రామారావు, అప్పిశెట్టి రత్తయ్య ఎన్నూరి నాగేశ్వరరావు, జానకీరామ్, ఐ.నరసింహారావు, పాలకేంద్రం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ తిరుపతమ్మ తిరణాలకు బందోబస్తు



కొల్లూరు మేజర్న్యూస్ కొల్లూరు మండలం లోని దోనేపూడి గ్రామంలో ఆదివారం లక్ష్మి తిరుపతమ్మ తిరణాలకు బందోబస్తు పై స్థానిక పోలీస్ స్టేషన్లో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావే శంలో రేపల్లె డిఎస్పి మురళీకృష్ణ మాట్లాడుతూ తిరునాళ్లకు వచ్చే మహిళలు బంగారు ఆభరణాలు జాగ్రత్తగా ఉంచుకోవాల న్నారు.ట్రాఫిక్ కి ఎలాంటి అవంతరాలు జరగకుండా పార్కింగ్ కి కేటాయించిన ప్రాంతంలోనే వాహనాలు ఉంచాలన్నారు. ఎన్నికల కోడ్ ఎన్నిసి మోడల్ కాండాక్ట్ ఆప్ కోడ్ అమల్లో ఉంది కాబట్టి భక్తులు ట్రాక్టర్లు, మోటార్ వాహనాలు మీద కానీ రాజకీయ పార్టీలకు సంబంధించి బ్యానర్లు, కానీ ఫ్లెక్సీలు కానీ పాంప్లెట్స్ గాని అంటించడం చేయ కూడదు మైకువినియోగించుకో వాలనుకున్న వాళుతప్పనిసరిగా పోలీసు వారి అనుమతి పొంది ఉండాలి. పోలీస్ 30 యాక్ట్, 144 సిఆర్పి సి అమల్లో ఉంది కాబట్టి ఎలాంటి గొడవలు కి గాని ఎలాంటి ఇబ్బందులకి గురికాకుండా గురి చేయకుండా ప్రశాంతంగా స్వామి వారిని దర్శనం చేసుకుని వెళ్లిపోవాలని సూచించారు.

## టీడీపీలో చేరిన మాజీ సర్పంచ్ రామకోటేశ్వరరావు



భట్టిప్రోలు, మేజర్న్యూస్: గుంటూరు లోని మాజీ మం త్రి నక్కా ఆనంద బాబు క్యాంపు కార్యాలయంలో వైసీపీ పార్టీ నుండి టీడీపీలో చేరిన భట్టిప్రోలు మండలం పల్లెకో న గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మండవ రామ కోటేశ్వర రావు,మరియు రాచూరు గ్రామ స్తులు.వైసీపీ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీ లోకి చేరిన వారిలో పల్లెకో న గ్రామం నుండి మాజీ సర్పంచ్ మండవ రామ కోటే శ్వరరావు. రాచూరు గ్రామం నుండికొల్లాటి కుమార స్వామి,జొన్న సురేష్,జొన్న శ్రీనివాసరావు గారు తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో పనిచేయాలని నిశ్చయించుకొని వైసీపీ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరారు. టీడీపీ లో చేరిన వారికీ మాజీ మంత్రి నక్కాఆనందబాబు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్ర మంలో రాయన ప్రసాదరావు తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ స్వామి మాతృమూర్తి వియోగం



కొండపి,మేజర్న్యూస్: కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి మాతృమూర్తి అయిన డోల సుబ్బమ్మ,(83) శనివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ స్వామి తల్లిదండ్రులైన కీర్తిశేషులు సిద్ధాంతి కోటయ్య, డోల సుబ్బమ్మ ఇరువురు తమ బిడ్డల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసి వారు ఉన్నత స్థితికి ఎదిగేలాగా కృషి చేసిన వారిగా తూర్పు రాయుడుపాలెం గ్రామంలో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవడం విశేషం. కీర్తిశేషులు సిద్ధాంతి కోటయ్య గారు సిద్ధాంతిగా మంచి పేరు సంపాదించుకుని రాష్ట్రంలో గుర్తింపు పొందిన ఒకరుగా నిలిచారు. కీర్తిశేషులు డోలా సుబ్బమ్మ గారు తమ బిడ్డలను క్రమశిక్షణతో పెంచి ఉన్నతమైన ఉద్యోగులుగా తీర్చిదిద్దినారు. ఎమ్మెల్యే డాక్టర్ స్వామి గృహానికి వెళ్ళినప్పుడు కీర్తిశేషులు డోల సుబ్బమ్మ గారు ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించేవారు. కీర్తిశేషులు డోల సిద్ధాంతి కోటయ్య, కోటమ్మలు జీవించినంత కాలం ప్రతి ఒక్కరితో ప్రేమ కలిగి నడుచుకోవటంతో తూర్పు నాయుడుపాలెం ప్రజలు డోలా సుబ్బమ్మ మృతి జీర్ణించుకోలేకపోతున్నారు. కోటమ్మ మృతి పట్ల ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి దామచర్ల సత్య, మండల టిడిపి అధ్యక్షులు కే విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, టిడిపి సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, కొండేపి నియోజకవర్గ పరిశీలకులు అడక స్వాములు, కొండేపి నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు కార్యకర్తలు కొండేపి ఎమ్మెల్యే డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామికి, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# వైకాపా తోనే అభివృద్ధి సాధ్యం: బూచేపల్లి శివ ప్రసాద్





దర్శి, మేజర్న్యూస్: రాష్ట్రంలో ప్రజలు ఆర్థికంగా ఏదేగెందుకు పలు సంక్షేమ పథకాలు ను ప్రవేశ పెట్టిన సంక్షేమ సారథి జగనన్న అని మాజీ ఎమెల్యే, వైకాపా అభ్యర్థి బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి అన్నారు. మండలం లో ని కట్టుబడి వారి పాలెం, దేవ వరం గ్రామాలలో మన ఊరి కి మన శివన్న ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న, యువత కు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరకల్లన్న అది వైకాపా తోనే సాధ్యం అన్నారు. చంద్రబాబు నమ్మే స్థితి లో ప్రజలు లేరని అన్నారు. మరోసారి జగనన్న ని సి. యం చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ రాష్ట్రం లోని అక్క చెల్లెమ్మ లకు ఆర్థిక అభివృద్ధి కి జగన్ మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. 2019ఎన్నికల ప్రచారం లో ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా మహిళా ల ఋణ లును మాపి చేశారు అన్నారు. మాట నిలబెట్టుకున్న వ్యక్తి సి. యం అని అన్నారు. కార్యక్రమం నికి ముందుగా చర్చ్ లో ప్రార్థన లు చేశారు. ఈ కార్యక్రమం లో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర మాజీ టీడీపీ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి వైఎస్సార్సీపీలో చేరిక



మార్కాపురం, మేజర్న్యూస్: పట్టణానికి చెందిన మాజీ రాష్ట్ర టీడీపీ మహిళా అధ్యక్షురాలు పొరుమామిళ్ళ విజయలక్ష్మి, మార్కాపురం మాజీ టీడీపీ మహిళా అధ్యక్షురాలు పసుపులేటి చెన్నలక్ష్మి మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం మార్కాపురం పట్టణంలోని 25వ వార్డులో ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు సమక్షంలో వారు, పలువురు మహిళలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం టీడీపీ నుండి వైఎస్సార్సీపీలో చేరిన మహిళా నాయకురాళ్లకు మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మహిళా నాయకురాళ్లు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మార్కాపురం అభ్యర్థి అన్నా రాంబాబు విజయానికి, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి విజయానికి కృషి చేస్తామన్నారు. పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే వైసీపీ ప్రభుత్వం, జగనన్నతోనే సాధ్యమని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అన్నా పార్టీలో చేరిన వారిని అభినందించి మీకు ఎటువంటి సమస్య ఎదురైనా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, మార్కాపురం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## మాగుంట రాఘవరెడ్డిని కలిసిన బీజేపీ రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ జీవి రెడ్డి



ఒంగోలు, మేజర్న్యూస్: బిజెపి, జనసేన, టిడిపి పార్టీ ఉమ్మడి కూటమి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట రాఘవరెడ్డితో రాష్ట్ర బిజెపి పార్టీ ఐటీ సెల్ కన్వీనర్ జీవీ రెడ్డి తన అనుచర వర్గంతో కలిసి శనివారం రాఘవ రెడ్డిని మర్యాదపూర్వకంగా మార్కాపురం వేదికగా కలవడం జరిగింది. ఈ కలిసిన సందర్భంలో రాఘవ రెడ్డితో జీవి రెడ్డి మార్కాపురం నియోజకవర్గానికి సంబంధించిన కొన్ని సమస్యలు ఎంతో కాలం నుంచి ఇక్కడున్న ప్రజానీకాన్ని పట్టిపీడిస్తున్నాయని అదేవిధంగా మార్కాపురం ప్రజానీకానీ వెలుగొండ ప్రాజెక్టు ఊరించి ఉరకలేస్తుందని, మార్కాపురం జిల్లా కేంద్రం విషయంలో మీరు కృషి చేయాలని మొదలైన సమస్యలు రాఘవ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. సానుకూలంగా స్పందించిన రాఘవ రెడ్డి, మార్కాపురం ప్రజానీకానికి సంబంధించిన సమస్యలు విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీపడబోనని ఈ సార్వత్రిక ఎన్నికల్లో కలిసికట్టుగా అందరూ కృషి చేయాలని అభ్యర్థించడం జరిగింది జీవీ.రెడ్డి బదులుస్తూ మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి కోసం మేము, మా అనుచరులతో మా పార్టీ తరపున గట్టి కృషి చేస్తామని మీ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తామని రాఘవ రెడ్డికి హామీ ఇవ్వడం జరిగింది.

## ఘనంగాభగత్ సింగ్ 93వ వర్ధంతి



భట్టిప్రోలు, మేజర్న్యూస్: భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా శనివారం టి ఎమ్ రావు హై స్కూల్లో భగత్ సింగ్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు చందులూరి రామకోటేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు పి. మనోజ్ కుమార్ మాట్లాడుతూ!వలస బ్రిటిష్ పాలకుల దాస్య శృంఖలాల నుంచి భారతదేశ విముక్తి కోసం 23 సంవత్సరాల వయసులోనే ప్రాణత్యాగం చేసిన మహెూన్నతుడు భగత్ సింగ్ అని అన్నారు.బ్రిటిష్ పరాయి పాలనలో నలుగుతున్న భారత ప్రజానీకానికి కూడు,గూడు,గుడ్డ, విద్యా,వైద్యం, ఉపాధి కోసం మరియు బానిసత్వ విముక్తి సొంత పాలన కోసం బ్రిటిష్ వారిని ధిక్కరించిన ధీశాలి అని కొనియాడారు.బ్రిటిష్ పార్లమెంటు మీద బాంబు దాడి చేసి ఆ నేర అభియోగంతో భగత్ సింగ్,రాజు గురు,సుఖదేవ్ లను 93 సంవత్సరాల క్రితం ఈరోజున ఉరితీసారని అన్నారు.అయితే దేశం కోసం ప్రాణాలర్పించి స్థిర స్థాయిగా ప్రజల మధ్య ఇంకా ఇప్పటికీ బ్రతికే ఉన్నారని అన్నారు.నేటి పరిస్థితులు కూడా నాటీ బ్రిటిష్ పాలకులను నిలిచిపోయేలా పాలన ఉందన్నారు.దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టి ప్రజలను ఇంకా పేదరికంలోనే మగ్గేతట్టు చేస్తున్నారన్నారు. కేంద్రంలో ఉన్నటువంటి మోడీ ప్రభుత్వం జాతీయ నూతన విద్యా విధానాన్ని తీసుకొని వచ్చి విద్యా వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని అన్నారు. విద్యా భారత దేశ ప్రజలకు అందకుండా పాతటి మనువాదాన్ని ప్రోత్సహించి కులవృత్తులని అంటగట్టాలని చూస్తున్నారని అన్నారు.నేడు ప్రతి విద్యార్థి, యువకుడు ఒక భగత్ సింగ్ కావాలని నాటి పరాయి పాలన నుండి విముక్తి కోసం పోరాడిన భగత్ సింగ్ అడుగుజాడల్లో నడుస్తూ నేటి విద్యా వైద్యం దేశ సంపదను ప్రజలకు చెందే విధంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా నిలిపివేత

సంతనూతలపాడు, మేజర్న్యూస్: మండలంలోని పి.పాగు డిపాడు, మన్నవారి పాలెం, చంద్రపాలెం, ఎస్.ఎన్. పాడు, ఇండస్ట్రియల్ ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలిపివే యడం జరుగుతుందని ఇన్చార్జి ఎఈ టి.సంతోష్ తెలిపారు. ఈ నెల 24వ తేదీ 7 గంటల నుండి మధ్యా హ్నం 1 గంట వరకు ఆయా గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగు తుందని ఏఈ సంతోష్ కుమార్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## బి.ఆర్.ఆక్స్ ఫర్డ్ స్కూల్ లో వెజిటబుల్ హాత్ డే కార్యక్రమం

కందుకూరు, మేజర్న్యూస్: కందుకూరు పట్టణంలోని స్థానిక పామూరు రోడ్డు లో గల బి.అర్ ఆక్స్ ఫర్డ్ ఒలింపియాడ్ స్కూల్ నందు శనివారం వెజిటబుల్ హాత్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆక్స్ఫర్డ్ విద్యాసం స్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడుతూ పిల్లలు తాజా కూరగాయలు,ఆకుకూరలు,శాఖాహారం తీసుకోవడం వలన మంచి ఆరోగ్య వంతులుగా ఉంటారని,విద్యార్థుల ఎదుగుదలకు కావలసిన ప్రోటీన్స్ విటమిన్స్ లభిస్తాయని తెలియజేశారు. పాఠశాల డైరెక్టర్ జి.బాల భాస్కర రావు మాట్లాడు తూ నేటితరం విద్యార్థులు కూరగా యలు, ఆకుకూరల కంటే కేక్, పిజ్జా, న్యూడిల్స్, చాక్లెట్స్,వంటి జంక్ ఫుడ్ పై ఆసక్తి కనబరుస్తున్నారని వాటికి దూరం చేయవలసిన బాధ్యత తల్లిదం డ్రులు, ఉపాధ్యాయుల మీద ఉందని ఇటు వంటి కార్యక్రమాల వలన విద్యార్థులకు విజ్ఞానంతో పాటు సృజనాత్మకత పెంపొం దుతాయని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యా సంస్థ ల కరస్పాండెంట్ బండి వెంకటే శ్వర్లు, కాలేజ్ డైరెక్టర్ బి.నరేంద్ర బాబు, తదితర ఉపాధ్యాయుని, ఉపాధ్యా యు లు తల్లిదండ్రు లు,విద్యార్థులు పాల్గొన్నారు.

## లక్ష్మీ డయాగ్నోస్టిక్స్ నూతన ప్రారంభోత్సవం

ఒంగోలు, మేజర్న్యూస్ : నేడు (ఆదివారం) ఒంగోలులోని ఈస్ట్ కెబి రెస్టారెంట్ ఎదురు, పిడిసిసి బ్యాంకు టౌన్ బ్రాంచ్ పక్కన నూతనంగా నెలకొల్పిన లక్ష్మి డయాగ్నోస్టిక్స్ ల్యాబ్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగుతుందని ల్యాబ్ అధినేత, క్వాలిఫైడ్ టెక్నీషియన్ నావూరి రాంబాబు తెలియజేశారు. శనివారం పత్రికా ప్రకటన ద్వారా ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆత్మీయులందరికి ఆహ్వానం పలికారు. ఉదయం 10.12 గంటలకు ప్రారంభోత్సవ జరగనున్నట్లు తెలిపారు. ఈ రోజు నుండి నెల రోజుల పాటు తమ ల్యాబ్లో ఉచితంగా షుగర్ పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. ఒంగోలు ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

# ఎన్నికల నిబంధనలకు లోబడే తిరుణాళ్ల జరుపుకోవాలి

## విద్యుత్ ప్రభల నిర్వాహకులతో సమావేశమైన జిల్లా అదనపు ఎస్పీ విఠలేశ్వర్

అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ 69వ వార్షిక తిరుణాళ్ల నిర్వహణ ఎన్నికల నిబంధనలకు లోబడే జరుపుకోవాల్సి ఉంటుందని జిల్లా అదనపు ఎస్పీ టీవీ విఠలేశ్వర్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద శనివారం మధ్యాహ్నం పురపాలక కౌన్సిలర్లు వైకాపా నేతలతో మాట్లాడారు. భక్తితో జరిగే ఇలాంటి ఉత్సవాలలో ప్రతి ఒక్కరు భాగస్వాములై విజయవంతం చేయాలన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో భక్తులు, విద్యుత్ ప్రభల నిర్వహకులు అందరూ కూడా ఎన్నికల సంఘం ఆదేశాలను తప్పకుండా అమలు పరచాలని సూచించారు. లక్షలాది మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో అందుకు తగినట్లుగా రవాణా మళ్లింపు చర్యలు చేపట్టామన్నారు. హైదరాబాదు నుంచి ఒంగోలు వైపు వెళ్లే వాహనాలన్నీ నరసరావుపేట చిలకలూరిపేట మీదుగా మేదరమెట్ల, ఒంగోలు మళ్లించడం జరిగిందన్నారు. అదేవిధంగా పొదిలి నుంచి విజయవాడ వెళ్లే వాహనాలు ఒంగోలు, మేదరమెట్ల మీదుగా విజయవాడకు ప్రయాణిస్తాయన్నారు. వినుకొండ నుంచి ఒంగోలు వెళ్లే వాహనాలు కూడా నరసరావుపేట అడ్డరోడ్డు నుంచి చిలకలూరిపేట మీదుగా మేదరమెట్ల, ఒంగోలు వెళ్లే విధంగా వీలు కల్పిస్తున్నామన్నారు. 25వ తేదీ ప్రధాన తిరుణాళ్ల రోజు రవాణాకు ఎటువంటి అంతరాయం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టేమన్నారు. చీరాల డిఎస్పి బేతపూడి ప్రసాద్ మాట్లాడుతూ తిరుణాళ్ల సందర్భంగా వచ్చే భక్తుల వాహనాలకు కూడా ఉచిత పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేశామని తెలిపారు. సంతమాగులూరు వైపు నుంచి వచ్చే వాహనాలకు చక్రాయపాలెం సమీపంలోనూ, అద్దంకి వైపు నుంచి వచ్చే వాహనాలకు అభయాంజనేయ స్వామి విగ్రహ సమీపంలోనూ, కలవకూరు రహదారి నుంచి వచ్చే వాహనాలకు సింగరకొండ పాలెం సమీపంలోనూ ఉచిత పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో అద్దంకి సీఐ కృష్ణయ్య ఎస్ఐలు నాగరాజు, రత్నకుమారి ఉన్నారు.



## మౌలామాంబకు శాంత వాహన కుమ్మరి సంఘం ఘన నివాళి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కే.బిట్రగుంట గ్రామం హైవే సమీపంలో ఉన్న శాంత వాహన కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో శనివారం మౌలామాంబకు పూలమాలవేసి నివాళులు అర్పించిన శాంతావాహన కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షులు ఏవి నరసింహా రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అయితే మౌలమాంబ జీవిత చరిత్ర గురించి రామాయణాన్ని గురించి అదే మాదిరిగా మహిళలు అన్ని రంగాలలో ముందడుగులో ఉండాలని చాటి చెప్పిన వ్యక్తి మౌలా మాంబానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ మాధవ పాల్గొన్నారు.



## వాతావరణ పరిరక్షణ మన బాధ్యత

చీరాల, మేజర్‌న్యూస్: కలుషితమై పోతున్న వాతావరణాన్ని కాపాడటం మనందరీ బాధ్యత అని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ మురళీ సూచించారు. స్థానిక వైపి



ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం ప్రపంచ వాతావరణ దినోత్సవం సందర్భంగా గోడ పత్రికల ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ మురళీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళి మాట్లాడుతూ మన ఆరోగ్యానికి ప్రధాన పరిరక్షణ మార్గం వాతావరణ పరిరక్షణేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జి నీలకుమారి, జంతు శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎన్ అంకమ్మ తదితర అధ్యాపకులు, విద్యార్థినీలున్నారు.

## కొత్త జంటకు కరణం వెంకటేష్ ఆశీర్వచనాలు

చీరాల, మేజర్ న్యూస్: నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కరణం వెంకటేష్‌భాబు వివాహా బంధంతో ఒక్కటైన నూతన వధూవరులను ఆశీర్వదించారు. స్థానిక పద్మశాలీయ కళ్యాణ మండపంలో శనివారం



నిర్వహించిన గుర్రం రాఘవ కుమార్తె వివాహా వేడుకకు కరణం కరణం వెంకటేష్‌భాబు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులైన సుమన్-శ్రావణీలకు అక్షింతలు వేసి, తన అమూల్యమైన ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జంజనం శ్రీనివాసరావు, దామర్ల శివయ్య, చిన్ని లీలాధర్, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జిలు, కో ఆప్షన్ సభ్యులు తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు ప్రజలు సహకరించాలి

### - పట్టణంలో కేంద్ర బలగాల కవాతు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా ప్రశాంతంగా ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకుని శాంతిభద్రతలకు సహకరించాలని పామూరు సిఐ రామానాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలో ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా పట్టణంలో ప్రధాన రహదారి పలువీధుల్లో సిఐ, యస్ఐలు, పోలీసు బలగాలు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయపార్టీల ప్రతినిధులు రెచ్చగొట్టే ప్రసంగాలు చేయరాదని అదేవిధంగా ఓటర్లను ప్రలోభాలకు గురిచేయరాదని ప్రజలు నిష్పక్షపాతంగా ధైర్యంగా ఓటుహక్కు వినియోగించుకోవాలని ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని ఎవరైనా ఎన్నికల నియమావళి చట్టాన్ని వ్యతిరేకిస్తే కఠినమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పామూరు సిఐ రామానాయక్, సిఎస్ పురం, వెలిగండ్ల యస్ఐలు ప్రేమ్ కుమార్, శివ, సిబ్బంది, కేంద్ర పోలీసు బలగాలు పాల్గొన్నారు.



## పుట్టిన బిడ్డకు ముర్రుపాలు శ్రేయస్కరం

కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని కంచర్లవారిపల్లి అంగన్వాడి కేంద్రం నందు పోషకార మహెూత్సవాల్లో భాగంగా సూపర్వైజర్ ఎం.వి.ఎస్ పార్వతి అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అంగన్వాడీ కేంద్రంలో కిట్లు, బాలామృతం, గుడ్లు, పాలు,ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, తృణ ధాన్యాలతో చేసిన 'లోగో'ను ప్రదర్శించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిశోర బాలికలు,



పెద్దలు, పిల్లలతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో సూపర్వైజర్ పార్వతి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే కిట్లు, బాలమృతం, గుడ్లు, పాలు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. కిట్లులోని రాగి, సజ్జ, జొన్న పిండి, ఎండు ఖర్జూరాలు, బెల్లము, వేరుశెనగ చిక్కీలు గర్భవతులు, బాలింతలు, పిల్లలు నిత్యం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. గ్రామంలో తక్కువ ధరకు దొరికే తృణధాన్యాలైన జొన్నలు, సజ్జలు, రాగులు, కొర్రలు, వరిగలు, ఆరికలు వీటితో తయారయ్యే వివిధ రకాల వంటకాలను తీసుకోవడం ద్వారా పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందని, రక్తహీనత తగ్గుతుందని ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని తెలిపారు. బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వాలని అవి మొదటి టీకా వలె పనిచేయునన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ధనలక్ష్మి, కళ్యాణి, శైలజ, ఆయాలు గ్రామంలోని గర్భవతులు, తల్లులు, కిషోర్ బాలికలు, పిల్లలు పాల్గొన్నారు.

## రైజ్‌లో ముగిసిన వర్క్‌షాప్

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వల్లూరు సమీపంలో రైజ్ కృష్ణ సాయి గాంధీ గ్రూప్ అఫ్ ఇన్స్టిట్యూషన్ నందు ఇంగినీరింగ్ ప్రథమ సంవత్సరము చదవుచున్న విద్యార్థులకు వెబ్ డిజైన్‌పై వర్క్ షాప్‌ను మూడు రోజుల పాటు నిర్వహించినట్లు కళాశాలల చైర్మన్ శిద్దా వెంకటేశ్వర రావు తెలియచేశారు. ఈ కార్యక్రమానికి ట్రైనర్‌గా డా.ఎస్.వి.నరేష్ అండ్ టీమ్





(నరేష్ టెక్నాలజీ అండ్ కన్సల్టెన్స్ సర్వీసెస్ డైరెక్టర్, సీనియర్ ట్రైనర్), గుంటూరు నుండి విచ్చేసి ఇంజినీరింగ్ మొదటి సంవత్సరము చదువుచున్న 200 మంది పైగా విద్యార్థులకు సియస్‌స్, హెచ్‌టియంయల్‌తో పాటు వివిధ రకాలైన వెబ్‌సైట్స్‌ను తయారు చేయటము, వివిధ రకాలుగా వెబ్ డిజైన్స్ తయారు చేసి వాటిని ఇంటర్నెట్‌లో ఏ విధంగా పొందుపరచాలి లాంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల చైర్మన్ ఇస్కాల రంగమన్నారు మాట్లాడుతూ ఈ వర్క్‌షాప్ ద్వారా మొదటి సంవత్సరం నుండే విద్యార్థులలో సృజనాత్మకత పెరిగి మంచి స్కిల్స్‌ను మెరుగుపరుచుకోవడానికి ఎంతగానో దోహదపడుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కెవి సుబ్రహ్మణ్యం, విభాగాధిపతి శ్రీదేవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్వేయర్ రిజిస్టర్ల నిర్వహణ పట్ల సంతృప్తి

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని సచివాలయాల సర్వేలు నిర్వహిస్తున్న రిజిస్టర్లు నిర్వహణ సంతృప్తికరంగా ఉందని డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే సుబ్బారాయుడు తెలిపారు. శనివారం మండల రెవెన్యూ కార్యాలయంలో సర్వేలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేర్లుగా జాయిన్ అయిన దగ్గర నుండి రికార్డులను పరిశీలించడం జరిగిందన్నారు. పెండింగ్ ఉంటే సరి చేసుకోవాలని సూచించారు. మండలంలో దాదాపు సర్వే రిజిస్టర్ పెండింగ్ లేదన్నారు. ఈత ముక్కల, మడనూరు, పాదర్తి, రాజుపాలెం, పాయికారి కంఢ్రిగ రెవెన్యూ గ్రామాల రీ సర్వే పూర్తయిందన్నారు. దాదాపు 18500 ఎకరాలు దాకా రీ సర్వేలో చేయడం జరిగిందన్నారు. ఈ సర్వేకి సంబంధించి 13 నోటిఫికేషన్ పూర్తయిందని అన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. సమావేశంలో మండల సర్వేయర్ సుధీర్ బాబు, సచివాలయాల సర్వేలు పాల్గొన్నారు.



## భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌లకు ఘన నివాళి

ఒంగోలు, మేజర్‌న్యూస్: డివైఎఫ్ఐ నగర కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ 93వ వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక గాంధినగర్ భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రంలో విజ్ఞాన కేంద్రం కన్వీనర్ ఎస్‌కె పీరు అధ్యక్షతన భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి పూనాటి ఆంజనేయులు మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల పోరాట స్ఫూర్తితో యువతకు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.ఎఫ్.బాబు, డివైఎఫ్ఐ నాయకులు హరి కృష్ణ, సురేష్, దాసు, సురేష్, సిఐటియు నాయకులు బాలచంద్రం, హుస్సేన్, బాలకృష్ణ, జాన్ బాషా, షుకూరు, శ్రీను, గురవయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని కేకే కంప్యూటర్స్ స్టూడెంట్స్ 20 మంది మాతా శిశు వైద్యశాలలోని తల్లులకు బ్లడ్ డొనేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో కేకే కంప్యూటర్ డైరెక్టర్ వి.రవీంద్ర మాతా శిశు వైద్యశాల సూపరింటెండెంట్, సిబ్బంది పాల్గొన్నారు.



## టిడిపికి ఓటేసి రాష్ట్రాన్ని కాపాడండి

కనిగిరి, మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ టిడిపికి ఓటు వేసి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి అన్నారు. శనివారం 16వ వార్డులో సూపర్ సిక్స్ పథకాలపై టీడీపి శ్రేణులు ఇంటింటా తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టీడిపి అధికారంలోకి వస్తే నిరోద్యుగులకు



నెలకు 3 వేలు నిరుద్యోగ భృతి, ప్రతి రైతుకు ఏటా 20 వేలు సాయం, ప్రతి స్త్రీకి నెలకు రూ.1500లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, స్కూల్ వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15 వేలు, ప్రతి ఇంటికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటేసి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపి పట్టణ యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, వివిఆర్ మనోహరరావు, చింతలపూడి తిరుపాలు, బుల్లా బాలబాబు, కోటా సురేష్, జాన్సన్, రిజ్వాన్, జక్రయ్య, చిన రామిరెడ్డి, కరణం అరుణ, వాజిదా తులసి, దొరసాని, పార్వతి, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిద్దాం

**- సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు**

మద్దిపాడు, మేజర్‌న్యూస్: భగత్ సింగ్ ఆశయాలను కొనసాగించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు పేర్కొన్నారు. మండల కేంద్రమైన మద్దిపాడులో గల కళామందిర్‌లో కిసాన్ మోర్చా, కార్మిక



సంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 23 ఏళ్ల వయసులో ఈ దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్ప దేశభక్తుడు భగత్ సింగ్ అని కొనియాడారు. నేడు దేశాన్ని పాలిస్తున్న బిజెపి కానీ, అది తొడుక్కున్న మతం ముసుగు ఆర్ఎస్ఎస్ గాని జాతీయ ఉద్యమంలో ఏనాడు పాల్గొనలేదని అటువంటి కుహనా దేశభక్తులు నేడు తామే అసలైన దేశభక్తులమని చెప్తుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. భగత్ సింగ్ చనిపోయే ముందు వరకు భారతదేశ స్వాతంత్రం కోసం అధ్యాయనం చేస్తూనే ఉన్నాడన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు కాసిం, ఆదిలక్ష్మి, రైతు సంఘం మండల నాయకులు కనపర్తి సుబ్బారావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఉబ్బ వెంకటేశ్వర్లు, యలమంద, కాకుమాను సుబ్బారావు, కవలా రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అధ్యాపకుడిని కఠినంగా శిక్షించాలి

చీరాల, మేజర్ న్యూస్: విద్యార్థిని విచక్షణా రహితంగా దాడి చేసి గాయపరచిన అధ్యాపకుడు కొత్తమాస్ బాలాజీని కఠినంగా శిక్షించాలని దళిత బహుజన్ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలాని డిమాండ్ చేశారు. స్థానిక ఏరియా వైద్యశాలలో గాయాలపాలై చికిత్స పొందుతున్న బొనిగల నవదీప్ అనే విద్యార్థిని శనివారం



షేక్ జిలాని పరామర్శించాడు. ఈ సందర్భంగా జిలాని మాట్లాడుతూ బాపట్ల పాలిటెక్నిక్ కళాశాల లో చదువుతున్న బొనిగల నవదీప్‌ను అదే కళాశాల అధ్యాపకుడు కొత్తమాసు బాలాజీ అమానుషం దాడి చేసి గాయపర్చాడని, అధ్యాపకుడుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశాడు. అదే విధంగా కళాశాల యాజమాన్యం నవదీప్ చికిత్స నిమిత్తం వారి తల్లిదండ్రులకు తక్షణమే ఆర్థిక సాయం అందజేయాలని డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన పార్టీ నాయకులు, నవదీప్ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్‌లకు ఘన నివాళి

ఒంగోలు, మేజర్‌న్యూస్: జాతీయ ఉద్యమ విప్లవ వీరులు భగత్ సింగ్ రాజు గురు సుఖదేవుల 93వ వర్ధంతి సందర్భంగా ఒంగోలులో ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఒంగోలులోనే కలెక్టర్ కార్యాలయం ఎదుట అంబేద్కర్ విగ్రహం దగ్గర నుంచి చర్చి సెంటర్ వరకు ఈ ప్రదర్శన జరిగింది. ఆనాడు బ్రిటిష్ సామ్రాజ్యవాద దోపిడీ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా దేశమాత స్వేచ్ఛ స్వాతంత్రాల కోసం తమ యవ్వన జీవితాన్ని తృణపాయంగా అర్పించిన విప్లవ వీరులు సహి భగత్ సింగ్ రాజు గురు సుఖదేవులని సిపిఎంఎల్ రెడ్డి స్టార్ జిల్లా కార్యదర్శి బి.సుబ్బారావు అన్నారు. అమరవీరుల స్ఫూర్తితో ఒక మనిషిని వేరొక మంచి దోచుకోవడానికి వీలు లేనటువంటి న్యాయమైన నూతన సమాజాన్ని భగత్ సింగ్ స్ఫూర్తితో కాగడాల వెలుగులో సాధించడమే ఆ వీరులకు నిజమైన నివాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండిపెండెంట్ లేబర్ పార్టీ అధ్యక్షులు దాసరి సుందరం, ఇన్సాఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ.సలార్, కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి ఎం.జార్జి, రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు కొంగర నరసింహ, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ పేరయ్య, సీనియర్ కమ్యూనిస్టు ఎల్.వెంకటేశ్వర్లు, ప్రజాస్వామికవాదులు ఆవుల సుబ్రహ్మణ్యం, కార్మిక నాయకులు, దళిత బహుజన నాయకులు ఎం.రమేష్, విప్లవ విద్యార్థి సంఘం మాజీ నాయకులు పరిటాల చక్రపాణి, పరిటాల మధు, సునీల్, రౌత్ భాను, సుధీర్, దళిత బహుజన శ్రామిక యూనియన్ నాయకులు కే.జోసెఫ్, ఓపిడిఆర్ జిల్లా కార్యదర్శి ఆదిలక్ష్మి ప్రసాద్, ప్రజా రచయిత పిన్నికి శ్రీను, డిహెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి కరువది సుబ్బారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంక్విలాబ్ జిందాబాద్ సామ్రాజ్యవాదం నశించాలి భగత్ సింగ్ రాజపూర్ సుఖదేవులకు జోహార్లు కొలనుమాదం మతోన్మాదం నశించాలని కార్పొరేట్ కాషాయ ఫాసిదాన్ని ఓడిద్దామని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## విముక్తి కోసం ఉద్యమించిన మహానేత భగత్ సింగ్

**- భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన సిపిఐ నేతలు**

పామూరు, మేజర్‌న్యూస్: విముక్తి కోసం ఉద్యమించిన మహానేత భగత్ సింగ్ అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి, సిపిఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్ అన్నారు. భగత్ సింగ్ 93వ వర్ధంతి వేడుకలు శనివారం సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణంలోని కందుకూరు బస్టాండ్ వద్ద ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం చిన్న వయసులో ఉరితాడు ముద్దాడిన విప్లవ వీర కిశోరం



సర్దార్ భగత్ సింగ్ అని అలాంటి భగత్ సింగ్ చరిత్రను నేడు విద్యార్థి ,యువత అధ్యయనం చేయాలన్నారు. వారి ఆశయాలు అమలు చేయాలని, వారి పోరాట స్ఫూర్తిని అలవర్చుకోవాలని వారు అన్నారు. స్వతంత్ర ఫలాలు పేద ప్రజలకు అందలేదన్నారు.భగత్ సింగ్ కలలు కన్నా భారతదేశం నేడు కార్పొరేట్ చేతుల్లో బందీగా మారిపోతుందన్నారు. బిజెపి ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో భారతదేశాన్ని కులాలు, మతాలు ప్రాంతాలు తో విడదీశారని విమర్శించారు. భారతదేశానికి మూలమైన లౌకిక రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేశారని మరొకసారి మోడీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చివేస్తారన్నారు. ఇప్పటికే భారతదేశ చరిత్రను మార్చి వేస్తున్నారని భగత్ సింగ్ లాంటి స్వాతంత్ర పోరాటాల చరిత్రను పాఠ్యాంశాల నుండి తొలగించారన్నారు. దేశ స్వాతంత్రం కోసం అసువులు బాసిన విప్లవ వీరుడు భగత్ సింగ్ కు భారతరత్న అవార్డు ఇవ్వాలన్నారు. భగత్ సింగ్ జయంతి, వర్ధంతిలను అధికారికంగా ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి వజ్రాల సుబ్బారావు, దస్తావేజులేఖరి ఎస్‌కె రఫీ, సిపిఐ నాయకులు రఘునాథరెడ్డి, ఆకుల మోహన్ రావు, ప్రసాదు, సూరిబాబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో గొడవలు పడొద్దు

**- ఎస్ఐ ఆంజనేయులు**

దర్శి, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల సమిపిస్తున్న తరుణంలో గ్రామాలలోని ప్రజలు గొడవలు పడొద్దని ఎస్ఐ ఆంజనేయులు సూచించారు. మండలంలోని బొప్పిడివారిపాలెం, ఈదర గ్రామాలలో శనివారం ఎస్ఐ పర్యటించారు. ఆయా గ్రామాలలోని ప్రజలతో సమావేశం నిర్వహించారు. గ్రామాలలోని విద్యావంతులు సి.విజిల్‌పై అవగాహనా కల్గి ఉండాలని కోరారు. సి.విజల్ ఉపయోగించే తీరును ప్రజలకు వివరించారు.



## పాఠశాల అభివృద్ధికి దాతలు సహకరించాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దాతలు సహకరించాలని హెచ్‌యం ఎ.శ్రీనివాసరావు కోరారు. ఆ గ్రామానికి చెందిన తాతపూడి దేవదానం, గ్రేసమ్మలు మృతి చెందారు. వారి కుమారుడు థామస్ రూ.50వేలు విలువ చేసే ఫర్నిచర్ అందచేశారు. థామస్‌ను ఉపాధ్యాయులతోపాటు, గ్రామస్థులు అభినందించారు.

## కరణం వెంకటేష్‌చే టెన్నిస్ టోర్నమెంట్ ప్రారంభం

చీరాల రూరల్, మేజర్ న్యూస్: నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబు రెడ్ టెన్నిస్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. స్థానిక మరియమ్మపేట సమీపంలోని ఐటీసీ అతిధి గృహంలోని క్రీడాప్రాంగణంలో శనివారం ఎంసీసీ లోకల్ రెడ్ టెన్నిస్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా కరణం వెంకటేష్‌బాబు హాజరైయ్యారు. ఈ సందర్భంగా కరణం



వెంకటేష్‌బాబు మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోండ్రు బాబ్జి, బొనిగల జైసన్‌బాబు, గొట్టిపాటి ఎబినేజర్, సల్లూరి అనిల్, కలవకూరి యానాదిరావు, సల్లూరి సత్యానందం, చిలుకోటలి శ్రీనివాసరావు, కోడూరి ప్రసాద్‌రెడ్డి, మామిడాల సుబ్బారావు, తలకాయల సుధీర్, వాసిమల్ల వాసు పాల్గొన్నారు

## ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి: ఎస్ఐ కోటయ్య



పొదిలి రూరల్, మేజర్ న్యూస్ :సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా గ్రామాల్లో అందరూ శాంతియుతంగా మెలగాలని ఎలా ఇటువంటి అవాంఛనీయ కార్యక్రమాలకు పాల్పడుద్దని జీ కోటయ్య శనివారం సూచించారు. పొదిలి మండలం మల్లవరం గ్రామ పంచాయితీ సందర్శించి ప్రజలకు వివిధ సూచనలు చేస్తూ ఇరు పార్టీల వారితో మాట్లాడి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎవరైనా అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామను హెచ్చరించారు. ఏమైనా సమస్యలు ఉన్నచో తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు ఆయన వెంట ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ ప్రవీణ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమల్లో వైకాపా ప్రభుత్వం ముందంజ

## 5వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించిన కృష్ణ చైతన్య





పొదిలి,మేజర్ న్యూస్ : సంక్షేమ పథకాలు అమలులో వైకాపా ప్రభుత్వం ముందుంజలో ఉందని ఆ దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు కృష్ణ చైతన్య అన్నారు. శనివారం స్థానిక 5వ వార్డులో ఎన్నికల ప్రచారం సాగించారు.ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి రానున్న ఎన్నికల్లో వైసీపీని అధికారంలోకి తీసుకురావడంతో పాటు తన తండ్రి అన్నా వెంకట రాంబాబును గెలిపించాలని కోరారు. పేదలకు సంక్షేమ పథకాలు అమలు కావాలంటే సీఎం గా మరోమారు జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమానికి వచ్చిన కృష్ణ చైతన్యకు ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలికి పూల వర్షం కురిపించారు.. ఎన్నికల ప్రచారానికి వచ్చిన కృష్ణ చైతన్యకు స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాస్ రెడ్డి, కేవీ రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోలమారి చెన్నారెడ్డి, మండల కన్వీనర్ హనీమూన్ శ్రీనివాసరెడ్డి, పట్టణ కన్వీనర్ షేక్ నూర్జహాన్ బేగం, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి,మాజీ ఎంపీపీ కోవెలకుంట నరసింహారావు, మాజీ జెడ్పిటిసి సాయిరాజేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీను, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి,క్లాస్ వన్ కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి, శివాలయం చైర్మన్ ఎక్కలి శేషగిరిరావు, మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ రబ్బానీ భాషా,ఆర్యవైశ్య నాయకులు తతా సత్యనారాయణ, మాదాలవారి పాలెం సొసైటీ అధ్యక్షులు ఆనికాళ్ళఈశ్వర్ రెడ్డి, రెడ్డి జేఏసీ డాక్టర్స్ విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్రం వెంకటరెడ్డి, ఆర్యవైశ్య నాయకులు తాతా సత్యనారాయణ,కొత్తూరు శీను, వైకాపా ఏరియా కోఆర్డినేటర్ సుధాకర్ రెడ్డి, సర్పంచులు అంబవరపు నారాయణరెడ్డి, రెడ్డిబోయిన సుబ్బయ్య, ఆవుల వెంకట సుబ్బారెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ రబ్బానీ భాష ,మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ మహబూబ్ బాషా, షేక్ మస్తాన్ వలీ, మాజీ వార్డు సభ్యులు చోటా ఖాసిం, ఆవుల చంద్రశేఖర్ రెడ్డి, మండల సేవాదళ్ అధ్యక్షులు వర్షం ఫిరోజ్, నగర పంచాయతీ బీసీ సెల్ అధ్యక్షులు పులగొర్ల శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లాపురం నరసింహులు, నగర పంచాయతీ అధికార ప్రతినిధి కోగర వెంకట్రావు ,మందలపు శ్రీనివాస్ రెడ్డి, ముక్కు శ్రీనివాసరెడ్డి, కలశం అంజిరెడ్డి, బండి అశోక్, సచివాలయం కన్వీనర్ భాను ప్రసాద్, సింగారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, నంది పాలెం నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి

**- సీఐ డి.మల్లికార్జునరావు**

కొనకనమిట్ల,మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా గ్రామాల్లో అందరూ శాంతియుతంగా మెలగాలని ఎలా ఇటువంటి అవాంఛనీయ కార్యక్రమాలకు పాల్పడుద్దని సీఐ మల్లికార్జునరావు శుక్రవారం సూచించారు. పెదారికట్ల, ఇరుసలగుండం గ్రామ పంచాయతీలను సందర్శించి ప్రజలకు వివిధ సూచనలు చేస్తూ ఇరు పార్టీల వారితో మాట్లాడి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎవరైనా అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏమైనా సమస్యలు ఉన్నచో తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు ఆయన వెంట ఎస్ఐ కే మాధవరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## సువిధ పోర్టల్ ద్వారా అనుమతి పొందాలి

నాగులుప్పలపాడు, మేజర్న్యూస్: ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాజకీయ పార్టీల ప్రతినిధులు, నాయకులు నిబంధనలు పాటించాలని తహసిల్దార్ అద్దేటి శ్రీనివాసరావు సూచించారు. తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీల నాయకులు, ప్రతినిధులు సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహణ, మైకు అనుమతికి ఆన్ లైన్ ద్వారా సువిధ పోర్టల్లో 48 గంటలు ముందుగా దరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలన్నారు. ఆఫ్ లైన్ ద్వారా సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల అధికారి కి దరఖాస్తు చేసుకొని అనుమతి పొందే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహసిల్దార్ శ్రీనివాసరావు హెచ్చరించారు.

**పోలింగ్ కేంద్రాలు పరిశీలన....**

వివిధ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను తహసిల్దార్ పరిశీలించారు. చీర్వానుప్పలపాడు, అమ్మనబ్రోలు, వినోదరాయుని పాలెం ,దాసరి వారి పాలెం, కనపర్తి గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను తహసిల్దార్ అద్దేటి శ్రీనివాసరావు శుక్రవారం పరిశీలించారు. ఆయా పోలింగ్ కేంద్రాలలో విద్యుత్, త్రాగునీరు, ర్యాంప్, మరుగుదొడ్లు, పోలింగ్ కేంద్ర భవన స్థితిగతులను పరిశీలించారు. ఆయన వెంట ఆర్ఐ ప్రమోద్, వీఆర్వోలు పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు

కందుకూరు, మేజర్న్యూస్: పట్టణంలోని పామూరు బస్ స్టాండ్ సెంటర్ సురేష్ రెడ్డి చికెన్ సెంటర్ యజమాని సన్నారెడ్డి సురేష్ రెడ్డి తన తండ్రి గారైన సన్నారెడ్డి రామి రెడ పేరు మీద చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ వేసవి కాలంలో ప్రజల దాహార్తి ని తీర్చేందుకు నిరంతరం మంచి నీరు అందించే చలివేంద్రాన్ని సురేష్ రెడ్డి చిన్న కుమారుడు మోహన్ కిషోర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బంధుమిత్రులు, స్థానికులు హాజరయ్యారు.

## జగనన్నతోనే పేద ప్రజల సంక్షేమం

కనిగిరి, మేజర్న్యూస్: పేద ప్రజల సంక్షేమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమవుతుందని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో గల బాదుల్లా వారి వీధిలో శనివారం వైసీపి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ



సంధర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో మల్లి రాజన్న రాజ్యం రావాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో అభివృద్ధి ,సంక్షేమం రెండు కళ్లుగా భావించి రాష్ట్ర ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పాలన కొనసాగించారన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ వాసవి సత్ర సముదయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ పులి శాంతి ( గోవర్ధన్ రెడ్డి) వైస్ చైర్మన్ మాణిక్యరావు, ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజ్, రాష్ట్ర మహిళా విభాగ కార్యదర్శి తమ్మినేని సుజాత, మాజీ ఏఎంసీ చైర్మన్ సరితా రెడ్డి, కౌన్సిలర్లు పసుపులేటి దీప,శ్రీరామ్ సతీష్, దేవరాజ్, వైసీపి నాయకులు దాసరి మురళి, షఫి ఆజాద్, రిజ్వానా ఖాలక్, పెన్నా ఏడుకొండలు, మున్సిపల్ కోఆప్షన్ చింతం శ్రీనివాసులు, గూడూరు అబ్రహం లింకన్, షేక్ కాజా, టౌన్ యూత్ అధ్యక్షుడు డాక్టర్ నాయబ్ రసూల్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బొట్టు శ్రీనివాసులు, షేక్ కరీమ్, షేక్ షరీఫుద్దీన్, షేక్ నామతుల్లా, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, అరుణోదర్, పిల్లి లక్ష్మీనారాయణ, కనమర్లపూడి లక్ష్మి, నాగమణి, భారతి పాల్గొన్నారు.

## పెన్షనరు 'శీలం పెద నాగేశ్వరరావు' మృతి

చీమకుర్తి, మేజర్న్యూస్ః చీమకుర్తి పట్టణంలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి పెన్షనరు శీలం పెద నాగేశ్వరరావు (71) మృతి చెందారు. శనివారం ఆయన భౌతికాయాన్ని చీమకుర్తి మండల పెన్షనర్ల సంఘం నాయకులు సందర్శించి ఘననివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. వారికి ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలను వచ్చేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో చీమకుర్తి మండల పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు మర్రి లక్ష్మీనారాయణ, నాయకులు డేవిడ్, సుబ్బారావు, ఉప్పుతోళ్ల నారాయణ, ఆజాద్, గోపి, గురవయ్య, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## గర్భాశయం నుండి 3.5 కేజీల కణితి తొలగింపు

**- స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ యస్.వి.గీతికా రెడ్డి**



పొదిలి, మేజర్ న్యూస్ : గర్భాశయం నుండి దాదాపు 3.5 కేజీల కణితిని ఎంతో క్లిష్టమైన శస్త్ర చికిత్స ద్వారా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, ఇప్పటివరకు అనితర సాధ్యం అయిన దానిని సుసాధ్యం చేసిన ఉదుముల హాస్పిటల్ పొదిలి ప్రాంత ప్రజలకు ఆరోగ్య రక్షగా మరోసారి నిరూపించుకున్నరు,శనివారం దర్శి మండలం వెంకటాయపాలెంకు చెందిన వెంకటమ్మ అనే 38సం మధ్య వయసు స్త్రీకి గర్భాశయంలో ఉన్న కానీ తిని అరుదైన శస్త్ర చికిత్సను డాక్టర్ గీతిక రెడ్డి ఆధ్వర్యంలో వైద్య బృందం నిర్వహించారు. ఇటువంటి శస్త్ర చికిత్సకు అవసరమైన పూర్తిస్థాయి మత్తు వైద్య నిపుణులు కూడా తమ ఆసుపత్రిలో అందుబాటులో ఉంచడం జరిగిందని ఈ వైద్యశాలలో మెరుగైన వైద్యం పొందేందుకు చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల వారికి ఎంత ఉపయోగపడుతుందని డాక్టర్ గీతికా రెడ్డి తెలిపారు.

## శాంతియుత వాతావరణములో ఎన్నికలు జరిగే విధంగా ప్రజలు సహకరించాలి

**- ఒంగోలు డిఎస్పీ ఎం.కిషోర్‌బాబు**

**- పి.నాయుడుపాలెంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అవగాహన సదస్సులో**

చీమకుర్తి, మేజర్న్యూస్ః శాంతియుత వాతావరణములో ఎన్నికలు జరిగే విధముగా ప్రజలు సహకరించాలని ఒంగోలు డిఎస్పీ ఎం.కిషోర్‌బాబు పేర్కొన్నారు.శనివారం చీమకుర్తి మండలంలోని పి.నాయుడుపాలెం, పాటిమీదపాలెం, కె.అగ్రహారం గ్రామాలల్లో ఒంగోలు డిఎస్పీ యం.కిషోర్‌బాబు



చీమకుర్తి సి.ఐ.ఓ.దుర్గా ప్రసాదు, ఎస్.ఐ.క్రిష్ణయ్యతో కలసి ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్బంగా డిఎస్పీ కిషోర్‌బాబు మాట్లాడుతూ ఓటర్లు వారి ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవచ్చునన్నారు. ఎవరైనా ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. పాత కేసులల్లో ఉన్న రౌడీషీటర్లను, పాత కేసులల్లో ఉన్న ముద్దాయిలను బైండోవర్ చేయడము, వాళ్లపై కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే పోలీస్ స్టేషన్‌కు వచ్చి సంప్రదించవచ్చునన్నారు. చీమకుర్తి మున్సిపల్ కార్యాలయంలో సంతనూతలపాడు నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ ఐ.ఏ.యస్.గోపాలకృష్ణ ఆఫీసు ప్రారంబించటం జరిగిందన్నారు. ఎటువంటి వాహనాల అనుమతి గానీ, మీటింగ్‌లకు అనుమతి గానీ, ప్రచార అనుమతి గానీ కావాలన్నా రిటర్నింగ్ అదికారి నుంచి అనుమతి పొందాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పి.నాయుడుపాలెం, పాటిమీదపాలెం, కె.అగ్రహారం గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## అన్నా ను గెలిపించాలని కోరుతూ దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో ప్రచారం

పొదిలి మేజర్ న్యూస్ : మార్కాపురం నియోజకవర్గం వైకాపా అభ్యర్థి అన్నా రాంబాబు ఒంగోలు ఎంపీ అభ్యర్థి భాస్కర్ రెడ్డి లను గెలిపించాలని



కోరుతూ శనివారం పొదిలి కాలేజీ రోడ్డు శ్రీపతి నగర్ లో వైఎస్ఆర్సిపి దివ్యాంగుల విభాగం పొదిలి మండల అధ్యక్షులు దేవెళ్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా అంజలి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల హామీలను 95% అమలు చేశారని ఆయన గుర్తు చేశారు. వైకాపా ప్రభుత్వం లోనే సంక్షేమ పథకాలు అమలు అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం నాయకులు శ్రీను, నరసింహ ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ ప్రభుత్వంలోనే అభివృద్ధి జరిగింది

## విజనరీ కలిగిన వ్యక్తి చంద్రబాబు

## ప్రగతి సాధించాలి అంటే తప్పనిసరిగా అందరూ ఓటు హక్కును వినియోగించుకోండి

## రాబోయే ఎన్నికలలో బాపట్ల పార్లమెంట్‌లోని ఏమ్మెల్యే అభ్యర్థులు అందరూ విజయం సాధిస్తారు:టికృష్ణప్రసాద్

## బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి



బాపట్ల, మేజర్‌న్యూస్: నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశంపార్టీ నాయకులు, బాపట్ల నియోజకవర్గ టిడిపి జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ, జనసేన పార్టీ నాయకులతో కలసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గంలో సమర్ధవంతమైన నాయకత్వం ఉందని అటువంటి నాయకత్వం వచ్చే ఎన్నికల్లో విజయం సాధిస్తుంద న్నారు బాపట్ల నియోజకవర్గ ఎంపీ అభ్యర్థిగా ఎంపిక కావడం అదృష్టం అన్నారు.

శనివారం విజయవాడలో ఏ-వన్ ఫంక్షన్‌హాలులో తెలుగు దేశం, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థుల వర్క్‌షాప్ నిర్వహించడంతో మేము అందరం హాజరు కావడం జరిగిందని అన్నారు. అనంతరం నరేంద్ర వర్మతో కలిసి బాపట్ల రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గతంలో నేను ఉమ్మడి గుంటూరు జిల్లా ఎస్పీగా పని చేశానని అన్నారు. ఈ ప్రాంతం పై నాకు పూర్తి అవగాహన ఉందని అన్నారు. బాపట్ల కు రావడం పుట్టినింటికి వచ్చినట్లుగా ఉంది.హైదరాబాద్ లాంటి ఒక అభివృద్ధి చెందిన నగరాన్ని చంద్ర బాబు నిర్మించారని అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ రావడం వలన రాష్ట్రం, దేశము బాగుపడుతుంది. ఈ డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలంటే తెలుగుదేశం కూటమికి అందరం ఓటు వేయాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఏడు నియోజక వర్గాల్లో గెలవడానికి సిద్దంగా ఉన్నామని అన్నారు.

# టిడిపిలోకి వైసిపి నేత శ్రీనివాసరావు



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని 45వ డివిజన్‌కు చెందిన వైసిపి నాయకులు షేక్ శ్రీనివాసరావు తెలుగు దేశం పార్టీలోకి చేరారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కండువా కప్పి పార్టీలోకి సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిహెచ్ సుబ్రహ్మణ్యం, టి. రవితేజ, అంబూరి శ్రీనివాస్, చింతల సుధా, సి. కళ్యాణ్ చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలి





## ఈవిఎంల గోడౌన్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవిఎం) భద్రతకు పటిష్టమైన చర్య లు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ఉదయం ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుసరించి త్రైమాసిక తనిఖీల్లో భాగంగా ఒంగోలు నగరం లోని మామిడిపాలెంలో గల ఈవియం గోడౌన్‌ను సందర్శించి ఇవియం, వివి పాట్స్ భద్రపరిచిన గోదాము సీల్స్‌ను, ఎలక్ట్రానిక్ ఓటింగ్‌కు సంబం ధించిన వివి ప్యాట్లు, కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్ లతో కలసి రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షం లో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇవియం ప్రాంగణంలో అమర్చిన సిసి కెమెరాల పనితీరు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించి అవసరమైన సూచనలను సంబంధిత అధికారులకు, సిబ్బందికి జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత ఏర్పాట్లలో భాగంగా ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోడౌన్ సీల్స్‌ను, సీసీటీవీల పని తీరు, భద్రతా ఏర్పాట్లను, ఫైర్ సేఫ్టీ ప్రమా ణాలను క్షుణంగా తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఒకే సారి పార్లమెంట్, అసెంబ్లీ నియెజకవర్గాలకు ఎన్ని కలు జరుగుచున్నందున అవసరమైన వివి ప్యాట్లు, కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూని ట్లను సిద్దం చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. జిల్లా కలెక్టర్ వారి వెంట వైసీపీ ప్రతినిధి క్రాంతి కుమార్, బిజెపి ప్రతినిధి రాజశేఖర్, టిడిపి ప్రతినిధి ఎం. కాలేషా భేగ్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి రసూల్ బాషా, సిపిఎం పార్టీ ప్రతినిధి ఎస్.డి అనీఫ్, బిఎస్పీ ప్రతినిధి డి. ఎర్రయ్య, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.





# వివాహ వేడుకల్లో మాగుంట





ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని ఏ1 కన్వెన్షన్‌లో నందు పెద్దిరెడ్డి పేరా రెడ్డి, శ్రీమతి ప్రసన్న లక్ష్మి కుమార్తె పూజిత, మాజీ డ్వామా పి.డి కొత్త సీనారెడ్డి, శ్రీమతి పద్మావతిల కుమారుడు చి. సుబ్బరామిరెడ్డిల వివాహ వేడుకలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు.

మాగుంట వెంట పార్టీ నాయకులు ఘన శ్యాం, తదితరులు ఉన్నారు. అనంతరం బృందావనం కల్యాణ మండపంలో మారెళ్ల రామకృష్ణ, శ్రీమతి శిరీషల కుమారుడు పృథ్వి కృష్ణ, తేజస్వినిల వివాహ మహెూత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఒంగోలు లోని ఎంఎస్ ఫంక్షన్ హాల్లో జూలగంటి రాంప్రసాద్ శ్రీమతి పద్మావతిల కుమార్తె వెంకట వైష్ణవి, వెంకట హర్షల వివాహ మహెూత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. గద్దలగుంటలోని ఓగిరాల రాధా కృష్ణమూర్తి శ్రీమతి ప్రసన్న రాణిల నూతన గృహప్రవేశం సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీనివాస కళ్యాణంలో మాగుంట పాల్గొన్నారు. మాగుంట వెంట అయినాబత్తిన ఘన శ్యాం, తాతా ప్రసాద్, గొర్రెపాటి శ్రీను తదితరులు ఉన్నారు. బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు కొప్పోలు లక్ష్మణరావు అరుణ కుమారిల కుమారుడు చి. సుమంత్, మౌనికల వివాహం సందర్భంగా శని వారం గద్దలగుంటలోని వారి నివాసంలో నూతన వధూవరుడు సుమంత్‌ని ఆశీర్వదించి శుభా కాంక్షలు తెలియజేశారు.

మాగుంటతో పాటు ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, అయినాబత్తిన ఘనశ్యాం, తాత ప్రసాద్, నాదెండ్ల సుధాకర్, పలువురు నాయకులు ఉన్నారు.

# 2024 ఎన్నికల యుద్ధంలో అందరూ గెలిచి తీరాలి

## కలిసికట్టుగా పని చేయాలి

## 50 రోజుల్లో పూర్తిగా ప్రజలకు అందుబాటులో ఉండాలి

## 'ఎన్నికల వ్యూహం వర్క్ షాప్'లో చంద్రబాబు అభ్యర్థులకు, నేతలకు దిశా నిర్ధేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : 2024 ఎన్నికల యుద్ధంలో అందరూ గెలిచి తీరాలని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. శనివారం విజయవాడ ఏ1 కన్వెన్షన్ సెంటర్ నందు నిర్వహించిన ఎన్నికల వ్యూహం వర్క్ షాప్‌లో అధినేత అభ్యర్థులకు దిశా నిర్ధేశం చేశారు. ఈ వర్క్ షాప్‌లో ఉమ్మడి ప్రకాశం జిల్లా టీడీపీ నాయకులు పాల్గొన్నారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్, రేపల్లి అనగాని సత్య ప్రసాద్, బాపట్ల వేమూరి నక్కా ఆనందబాబు, వేగశనగ నరేంద్ర వర్మ, చీరాల ఎంఎం కొండయ్య, పర్చూరు ఏలూరి సాంబశివరావు, కొండేపి డోల బాలవీరాంజనేయస్వామి, అద్దంకి గొట్టిపాటి రవి కుమార్, ఎస్ఎన్ పాడు బిఎన్ విజయకుమార్, కనిగిరి ఉగ్ర నరసింహారెడ్డి, గిద్దలూరు ముత్తుముల అశోక్‌రెడ్డి, మార్కాపురం కందుల నారాయణ రెడ్డి, యర్రగొండపాలెం గూడూరి ఎరిక్షన్ బాబు, కందుకూరు ఇంటూరి నాగేశ్వరరావు, దామచర్ల సత్య, బాచిన చెంచుగరటయ్య, దర్శి గోరంట్ల రవి కుమార్, నారపుశెట్టి పాపారావులు పాల్గొన్నారు. రానున్న ఎన్నికలు ఎంతో కీలకం అన్నారు. ప్రతీ ఒక్క అభ్యర్థి గెలిచి తీరాలని పిలుపునిచ్చారు. వచ్చే 50 రోజులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.

ప్రతీ ఓటరను కలిసి వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, టిడిపి అధికారంలోకి వస్తే చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలు గురించి వివరించాలని పిలుపునిచ్చారు.